




Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సోమవారం, 29 జూలై 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 51 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




## ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం


- కేంద్ర పథకాలను అమలు చేయాల్సిందే..
- రాష్ట్రాల్లో 100 శాతం అమలు చేయాలి
- పేద సంక్షేమ పథకాలను తారుమారు చేయరాదు
- పథకంలో ఎలాంటి తగ్గింపు చేయరాదు
- సంక్షేమ పథకాలు విస్తృతంగా వ్యాప్తి చెందేలా చూడాలి
- రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య ఉమ్మడి సమన్వయం అవసరం
- బీజేపీ పాలిత రాష్ట్రాలకు మోడీ టాస్క్
- వరుసగా రెండో రోజు బీజేపీ అగ్రనేతల భేటీ

కేంద్ర ప్రభుత్వ పథకాలను ఆయా రాష్ట్రాల్లో 100 శాతం అమలు చేయాలని, కానీ కేంద్ర ప్రభుత్వ పథకాల్లో ఎలాంటి మార్పులు చేయవద్దని బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్య మంత్రులు, ఉప ముఖ్యమంత్రులకు ప్రధాని మోడీ సూచించారు. ప్రభుత్వం పథకాలను నిశితంగా పరిశీలించి.. ప్రజలపై దాని ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని సిద్ధం చేస్తుందని, అందుకే అందులో ఎలాంటి మార్పులు చేయరాదని మిగతా 2లో..

## మను భాకర్‌కు కాంస్యం

### పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు తొలి పతకం

పారిస్ ఒలింపిక్స్ 2024లో భారత్ తొలి పతకం సాధించింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో మను భాకర్ కాంస్య పతకాన్ని గెలిచింది. 221.7 పాయింట్ల తేడాతో బాకర్ మూడో స్థానంలో నిలిచింది. దీంతో ఒలింపిక్స్ లో షూటింగ్‌లో పతకం సాధించిన తొలి భారత మహిళా షూటర్‌గా మను బాకర్ రికార్డు సృష్టించింది. ఇద్దరు కొరియన్ అథ్లెట్స్ స్వర్ణం, రజతం పతకాలు సాధించారు. మరోవైపు.. పురుషుల 10మీ ఎయిర్ పిస్టల్ క్వాలిఫికేషన్ రౌండ్‌లో అర్జున్ బబుతా అదరగొట్టేశాడు. 630.1 స్కోర్‌తో ఏడో స్థానంలో నిలిచి ఫైనల్‌కు క్వాలిఫై అయ్యాడు. ఇదే విభాగంలో మరో భారత షూటర్ సందీప్ సింగ్ 629.3 స్కోర్ సాధించి 12వ స్థానంతో సరిపెట్టుకున్నాడు.




## రాష్ట్రంలో భారీ వర్షాలు..

- ఉధృతంగా ఉప్పొంగుతున్న వాగులు, వంకలు
- వరదల్లో చిక్కుకున్న గ్రామాలు
- గోదావరి-శబరి నదుల ఉగ్రరూపం..
- ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తున్న నది
- విలీన మండలాల్లో టెన్షన్ టెన్షన్



ఏపీలో భారీ వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగుల్చాయి. మరోవైపు.. లంక గ్రామాలు ఇంకా వరద నీటిలోనే ఉన్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంకా రాష్ట్రంలో పలు చోట్ల వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. అల్లూరు జిల్లాలో వర్షాల జోరు తగ్గలేదు. దీంతో.. వాగులు, వంకలు ఉధృతంగా ఉప్పొంగుతున్నాయి. ముంచంగిపుట్టు మండల పరిధిలో భారీ వర్షాలకు లక్ష్మీపురం పంచాయితీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రెండు వారాలు క్రితం నుండి గెడ్డలు ఉధృతి వల్ల జనజీవనం స్తంభించి పోయింది.. వారపు సంతకు వెళ్లి నిత్యావసర సరుకులు తీసుకొని రావడానికి 30 గ్రామాల గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. బైకులను డోలిమోత తీసుకొని వెళ్తున్నారు గిరిజనులు.

మిగతా 2లో..





తెలంగాణ ప్రభుత్వ స్ఫూర్తితో ఏపీలో చంద్ర బాబు కూడా ఆడవారికి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేశారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి అందుకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదంతా ఇప్పుడు ఓ కొలిక్కి తెచ్చిన అధికారులు సీఎం చంద్రబాబుకు తమ నివేదికలు సమర్పించారు. అయితే సోమవారం దీనిపై ఏపీలో సమీక్ష సమావేశం నిర్వహించి దీనిపై కీలక నిర్ణయం తీసుకోవాలని అనుకుంటున్నారు సీఎం చంద్రబాబు.

## ఆగస్టు 1 నుంచి మహిళలకు ఫ్రీ బస్ పథకం అమలు!!

- సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్న అధికారులు
- ప్రభుత్వంపై రూ.250 కోట్ల రుణ భారం
- నేడు అధికారులతో సిఎం సమీక్షా సమావేశం

**ఆడవారికి ఉచిత బస్సు సౌకర్యం ఇవ్వడం ద్వారా ప్రభుత్వంపై రూ.250 కోట్ల భారం పడనుంది. ఇప్పటికే ఈ పథకం కర్ణాటక, తెలంగాణలో విజయవంతంగా అమలవుతోంది. అయితే ఏ ఏ బస్సులలో ఈ సదుపాయం కల్పిస్తే బాగుంటుంది? దానికి కూడా కొన్ని పరిమితులు వంటి అంశాలు అన్నీ సోమవారం సమీక్షలో చర్చకు వచ్చే అవకాశం ఉంది.**

తెలంగాణలో జీరో టిక్కెట్ విధానం అమలు చేస్తున్నారు. దీని వలన ప్రయాణికులు డబ్బులు చెల్లించకపోయినా దాని విలువ ఈ టిక్కెట్ ద్వారా మిషన్ లో కౌంట్ అవుతుంది.దీనితో రోజుకు ఎంత మంది ప్రయాణం చేశారు..ఎంత ఖర్చయింది అన్న విషయం ఏ రోజుకారోజు లెక్కలోకి వచ్చేస్తుంది. ఇప్పుడు ఏపీలోనూ జీరో టిక్కెట్ విధానాన్ని అమలు చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. అన్నీ అంశాలు అనుకూలంగా ఉంటే ఆగస్టు 1 నుంచి గానీ లేక 15 నుంచి గానీ ఈ పథకాన్ని ఏపీలో ప్రారంభించాలని చంద్రబాబు భావిస్తున్నారు.



పల్లె వెలుగుకు మాత్రమే ఉచిత సర్వీసు అమలు చేద్దామా లేక ఎక్స్ ప్రెస్ బస్సులలో కూడా అమలు చేద్దామా అలాగే విజయవాడ, విశాఖ వంటి సిటీలలో మెట్రో బస్సులలోనూ మహిళలకు ఉచిత బస్సు ఫెసిలిటీ ఇద్దామా అనే అంశాలన్నీ సోమవారం సమీక్షలో చర్చకు రానున్నాయి. ఏపీలో రోజుకు 30 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తుంటారు. ఇప్పుడు మహిళలకు ఉచితం ప్రకటిస్తే అందులో సగానికి సగం ఆదాయం తగ్గిపోతుంది. అందుకోసం ఆర్టీసీ లో ప్రత్యామ్నాయ మార్గం ద్వారా ఆదాయం పెంచుకునే దిశగా ఏపీ సర్కార్ పయనిస్తోంది.

## బ్రెజిల్ నుంచి విశాఖకు వచ్చిన డ్రగ్స్ పై విచారణ జరిపించాలి

### మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్

బ్రెజిల్ నుంచి విశాఖకు వచ్చిన డ్రగ్స్ మీద విచారణ జరిపించాలని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్ర పార్లమెంటు సభ్యులు పార్లమెంట్‌లో ప్రస్తావించి ఎంక్వైరీ కోసం డిమాండ్ చేయాలని కోరారు. గుజరాత్, మహారాష్ట్రకు మాత్రమే ఇప్పటి వరకు డ్రగ్స్ దిగుమతుల ఆనవాళ్లు ఉన్నాయని.. రాజకీయ కోణంలో కాకుండా రాష్ట్ర ప్రయోజనాల కోణంలో విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మిగతా 2లో..



## ప్రశాంత్ కిశోర్ రాజకీయ పార్టీ!!

### అక్టోబరు 2న గాంధీ జయంతి రోజు ప్రకటన

ప్రముఖ ఎన్నికల విశ్లేషకుడు ప్రశాంత్ కిశోర్‌కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం చేపడుతోన్న 'జన్ సురాజ్' యాత్రను.. రాజకీయ పార్టీగా మలచనున్నట్లు తెలిపారు. అక్టోబరు 2న గాంధీ జయంతి రోజు ప్రారంభించనున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది బిహార్ శాసనసభ ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేస్తామని వెల్లడించారు.పట్నాలో నిర్వహించిన 'జన్‌సురాజ్' రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ప్రశాంత్ కిశోర్ మాట్లాడారు. పార్టీ నాయకత్వం వంటి వివరాలు అనంతరం వెల్లడిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకుర్ మనవరాలు జాగృతి ఠాకుర్ తదితరులు హాజరయ్యారు. బిహార్‌లో రెండేళ్ల క్రితం 'జన్ సురాజ్' యాత్రను ప్రశాంత్ కిశోర్ ప్రారంభించారు.



## స్ఫూర్తిప్రదాతల పేర్లతో ప్రభుత్వ పథకాల అమలు హర్షణీయం

### ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

భావి తరాలకు స్ఫూర్తిని అందించే సమాజ సేవకులు, శాస్త్రవేత్తలు, విద్యావేత్తల పేర్లతో ప్రభుత్వ పథకాలను అమలు చేయడం హర్షణీయమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర



విద్యాశాఖలో పథకాలను డా.సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ, అబ్దుల్ కలాం పేర్లతో అమలు చేయాలని నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు సోషల్ మీడియా వేదిక ద్వారా అభినందనలు తెలిపారు. అదేవిధంగా విద్యా శాఖ మంత్రి లోకేశ్ కు కూడా ఆయన అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో అన్ని పథకాలకు ముఖ్యమంత్రి తన పేరే పెట్టుకున్నారన్నారు. ఆ దుస్సంప్రదాయానికి మంగళం పాడి, విద్యార్థులలో స్ఫూర్తిని కలిగించేవారి పేర్లతో పథకాలను అమలు


మిగతా 4లో..

## టెట్ ఆన్‌లైన్ దరఖాస్తు గడువు పొడిగింపు

### ఏపీ ప్రభుత్వం కీలక ప్రకటన

అమరావతి, జూలై 28: ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్)కు జులై 2వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ జులై 4వ తేదీ నుంచి ప్రారంభమైంది. ఆగస్టు 3వ తేదీతో దరఖాస్తు ప్రక్రియ ముగుస్తుంది. అయితే టెట్ ఆన్‌లైన్ దరఖాస్తు గడువు పొడిగింపుపై తాజాగా ఏపీ సర్కార్ కీలక ప్రకటన చేసింది. టెట్ దరఖాస్తుల గడువును పెంచుతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరగుతుంది. ఈ నేపథ్యంలో ఏపీ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు స్పందిస్తూ.. టెట్ దరఖాస్తు గడువును పొడిగించడం లేదని క్లారిటీ

మిగతా 2లో..




## జగనన్నా.. ఇంత పిరికితనమా?

- సిగ్గు సిగ్గు.. మాజీ ముఖ్యమంత్రి జగన్ గారు
- జగన్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్
- మోసం చేయడం మీకు కొత్తేమీ కాదు
- ఓట్లు వేసిన ప్రజలను అవమానించడం మీకే చెల్లింది
- వైఎస్ షర్మిలా రెడ్డి మరోసారి పదునైన విమర్శలు



మాజీ సీఎం వైఎస్ జగన్‌పై వైఎస్ షర్మిలా రెడ్డి మరోసారి పదునైన విమర్శలు గుప్పించారు. జగన్‌ను టార్గెట్ చేస్తూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అసెంబ్లీకి పోని జగన్ మోహన్ రెడ్డి %మీూా% పదవికి రాజీనామా చేయాలన్నారు. "సిగ్గు సిగ్గు మాజీ ముఖ్యమంత్రి శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారు అంటూ తనదైన శైలిలో రెచ్చిపోయారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతా అనడం జగన్ అజ్ఞానానికి నిదర్శనమన్నారు. ఇంతకు మించిన పిరికితనం, చేతకానితనం, అహంకారం ఎక్కడ కనపడవు, వినపడవంటూ ధ్వజమెత్తారు. మోసం చేయడం మీకు కొత్తేమీ కాదు, జగన్ మోహన్ రెడ్డి అంటూ ఫైర్ అయ్యారు. మిమ్మల్ని ఎన్నుకుని, అసెంబ్లీకి పంపిన ప్రజలను ఇలా వెర్రిగా, వింతగా మోసం చేయడం, ఓట్లు వేసిన ప్రజలను అవమానించడం మీకే చెల్లిందని పేర్కొన్నారు షర్మిల. మిగతా 3లో..

## ఢిల్లీలో దారుణం..

## కోచింగ్ సెంటర్లోకి నీళ్లు..

### ముగ్గురు విద్యార్థులు మృతి

- ప్రభుత్వ సంస్థల బాధ్యతారాహిత్యం
- ఢిల్లీ కోచింగ్ సెంటర్ ఘటనపై స్పందించిన రాహుల్

ఢిల్లీలో శనివారం సాయంత్రం కురిసిన వర్షంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. పాత రాజేంద్రనగర్‌లోని ఓ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్ ఒక్కసారిగా నీటితో నిండిపోవడంతో విద్యార్థులకు ఎటు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఈ ఘటనలో ముగ్గురు విద్యార్థినులు మృతి చెందారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, అగ్నిమాపక దళ బృందాలను సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనకు మిగతా 2లో..

## తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కొత్త అధ్యక్షుడిగా భరత్ భూషణ్

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కొత్త అధ్యక్షుడిగా భరత్ భూషణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈయనను డిస్ట్రిబ్యూటర్ సెక్టార్ నుంచి అధ్యక్షుడిగా సభ్యులు ఎన్నుకున్నారు. దిల్ రాజు పదవి కాలం ముగియడంతో ఫిల్మ్ ఛాంబర్ ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే, ఈసారి ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్ష పదవిని డిస్ట్రిబ్యూటర్ మిగతా 2లో..



# ఢిల్లీలో దారుణం..

**మొదటిపేజీ తరువాయి..**

సంబంధించి ఢిల్లీ పోలీసులు మాట్లాడుతూ సాయంత్రం భారీ వర్షం కురిసిందని, ఆ తర్వాత బేస్‌మెంట్ నీటితో నిండిపోయిందని చెప్పారు. సహాయక చర్యలు ప్రారంభించారు. నీరు బయటకు రావడానికి సమయం పడుతోంది. టీమ్ తన వంతు ప్రయత్నం చేస్తోంది. ఇప్పటి వరకు ముగ్గురి మృతదేహాలను వెలికి తీశారు. ఈ ఘటనపై న్యూఢిల్లీ ఎంపీ బన్సూరి స్వరాజ్ మాట్లాడుతూ విద్యుదాఘాతం వల్లే కొందరు చిన్నారులు చనిపోయారని ఆరోపించారు. కొందరిని రక్షించారు. ఈ ఘటనపై ఢిల్లీ ప్రభుత్వం మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించింది. వర్షాల తర్వాత ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడం.. చెట్లు నేలకూలడంతో ప్రజలు ప్రయాణానికి ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలని సూచించారు. కనిష్ట ఉష్ణోగ్రత 28.2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైందని, ఇది ఈ సీజన్‌లో సగటు ఉష్ణోగ్రత కంటే ఒక డిగ్రీ ఎక్కువ అని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ఘటనకు సంబంధించి ఢిల్లీ మృతిచెందడం చాలా దురదృష్టకరం. కొద్దిరోజుల క్రితం కూడా వర్షాల వల్ల విద్యుత్ షాక్ తగిలి ఓ విద్యార్థి ఇదేవిధంగా దుర్మరణం చెందాడు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ ఘటనకు కారణం వ్యవస్థల సంయుక్త వైఫల్యం. అసురక్షితమైన నిర్మాణం, పేలవమైన భవన నిర్మాణ ప్రణాళిక, సంస్థల బాధ్యతాహరాహిత్యం వల్ల సామాన్య ప్రజలు తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. సురక్షితమైన, సౌకర్యవంతమైన జీవితం ప్రతి ఒక్కరి హక్కు. దాన్ని అందించడం అనేది ప్రభుత్వాల బాధ్యత' అంటూ రాహుల్ గాంధీ సోషల్ మీడియా(ఎక్స్) వేదికగా పేర్కొన్నారు. కాగా కోచింగ్ యాక్సిడెంట్ మొత్తం కథను యూపీఎస్సీ విద్యార్థి వివరంగా చెప్పుకొచ్చారు. ఉజ్వల భవిష్యత్తు కోసం కలలు కన్న ఈ ముగ్గురు విద్యార్థుల జీవితాలు క్షణికావేశంలో ముగిశాయి. ముగ్గురి మరణానికి కారణమెవరైనా ఉంటే అది నిర్లక్ష్యమే. ఈ నిర్లక్ష్యమే బేస్‌మెంట్‌లో ఉన్న ముగ్గురు చిన్నారుల ప్రాణాలను




పోలీసుల ఒక ప్రకటన విడుదల చేశారు. కోచింగ్ సెంటర్‌లోని బేస్‌మెంట్‌లో చిక్కుకున్న విద్యార్థులను రక్షించేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయని పోలీసులు తెలిపారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ డైవర్లు కూడా పాల్గొన్నారు. రాత్రి కావడంతో బేస్ మెంట్ పూర్తిగా నీటితో నిండిపోవడంతో డైవర్లు వెతుకుతూనే ఉన్నారు. వర్షం తర్వాత, రాజధానిలోని అనేక ప్రాంతాల్లో నీటి ఎద్దడిని నివారించడానికి ట్రాఫిక్ పోలీసులు కూడా అనేక మార్గాలను మళ్లించారు. కుతుబ్ మినార్ మెట్రో స్టేషన్ సమీపంలో నీటి ఎద్దడి కారణంగా అనువ్రత్ మార్గ్‌లో ఇరువైపులా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ప్రయాణికులు ఈ మార్గాలను నివారించాలని సూచించారు. మరోవైపు చట్టా రైల్ చౌక్, నిగమ్ బోద్ ఘాట్ వద్ద నీటి ఎద్దడి కారణంగా వాహనాల రూట్ మార్చారు. గురు రవిదాస్ మార్గ్‌లోని రెండు క్యారేజ్‌వేలపై కూడా ట్యాంక్ రోడ్ చౌక్ సమీపంలో చెట్టును కూల్చివేయడం వల్ల ట్రాఫిక్ ప్రభావితమైంది. ప్రయాణికులు ఈ మార్గాన్ని నివారించాలని సూచించారు. ఢిల్లీలో ఆదివారం కూడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఆదివారం కూడా ఆకాశం మేఘావృతమై ఉండవచ్చని వాతావరణ శాఖ తెలిపింది. ఈ సమయంలో గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు వరుసగా 36, 29 డిగ్రీల సెల్సియస్‌లుగా నమోదయ్యే అవకాశం ఉంది. ఈ ఘటనపై పార్లమెంటులో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ.. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పేలవమైన భవన నిర్మాణ ప్రణాళిక, భద్రతలేని నిర్మాణం.. అదేవిధంగా ప్రభుత్వ సంస్థల బాధ్యతారాహిత్యానికి సామాన్య ప్రజలు మూల్యం చెల్లించాల్సి వస్తున్నదంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 'ఢిల్లీలోని ఓ భవనంలోకి నీరు చేరి పోటీ పరీక్షలకు ప్రిపేరవుతున్న అభ్యర్థులు బలిగొంది. ప్రత్యక్ష సాక్షి విద్యార్థి (హిర్దేశ్ చౌహాన్) చెప్పిన నిజం చాలా ఆశ్చర్యం కలిగిస్తుంది. హిర్దేశ్ చౌహాన్ మాట్లాడుతూ, 'ఈ భయంకరమైన సంఘటన నుండి బయటపడిన వారిలో నేను ఒకడిని. 10 నిమిషాల్లో బేస్ మెంట్ నిండిపోయింది. సాయంత్రం 6.40 అయింది. మేము పోలీసులకు, %చీణహీూ% కి కాల్ చేసాము, కాని వారు రాత్రి 9 గంటల తర్వాత వచ్చారు. అప్పటికి నా సహచరులు ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు, ముగ్గురు ఆసుపత్రిలో చేరారు. వారి కోసం ప్రార్థించండి.' అన్నారు. అదే సమయంలో ప్రమాదం జరిగిన సమయంలో పెద్దగా అరుపులు వినిపించాయని మరో ప్రత్యక్ష సాక్షి విష్ణు తెలిపారు. పిల్లలు కేకలు వేయడంతో పెద్ద సంఖ్యలో గుమిగూడారు. ఇన్‌స్టిట్యూట్ వెనుక భాగంలో దాదాపు 12 అడుగుల ఎత్తులో గోడ ఉంది కానీ ఎగ్జిట్ గేట్ లేదు, అయితే సమీపంలో నిర్మించిన ఇతర కోచింగ్ సెంటర్‌కు వెనుకవైపు ఎగ్జిట్ గేట్ ఉంది. తద్వారా ఏదైనా ప్రమాదం జరిగితే సురక్షితంగా బయటకు తీయవచ్చు. ఈ ఘటనపై ఢిల్లీ అగ్నిమాపక శాఖ డైరెక్టర్ అతుల్ గార్గ్ మాట్లాడుతూ.. నిన్న సాయంత్రం 7:10 గంటలకు కరోల్ బాగ్ ప్రాంతంలోని బేస్‌మెంట్‌లో కొంతమంది పిల్లలు చిక్కుకుపోయారని మాకు కాల్ వచ్చింది. మేము సంఘటనా స్థలానికి చేరుకున్నప్పుడు, బేస్ మెట్ నీటితో నిండిపోయింది. ఇంతకు ముందు మేము నీటిని పంప్ చేయవలసి ఉంది, కానీ మేము అలా చేయడానికి ప్రయత్నించినప్పుడు, వీధి నీరు తిరిగి నేలమాళిగలోకి ప్రవహిస్తోంది. నీటి మట్టం తగ్గుముఖం పట్టడంతో.. మేము నేలమాళిగను ఖాళీ చేసాము. అప్పుడు పిల్లలు రక్షించబడ్డారు. చాలా సమయం పట్టింది. నేలమాళిగ 12 అడుగులు కాబట్టి చాలా సమయం పట్టింది. ముగ్గురు విద్యార్థుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నాం. విచారణ జరుపుతున్నామని తెలిపారు.

# రాష్ట్రంలో భారీ వర్షాలు..

**మొదటిపేజీ తరువాయి..**

ఏపీలో భారీ వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగుల్చాయి. మరోవైపు.. లంక గ్రామాలు ఇంకా వరద నీటిలోనే ఉన్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంకా రాష్ట్రంలో పలు చోట్ల వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. అల్లూరు జిల్లాలో వర్షాల జోరు తగ్గలేదు. దీంతో.. వాగులు, వంకలు ఉధృతంగా ఉప్పొంగుతున్నాయి. ముంచంగిపుట్టు మండల పరిధిలో భారీ వర్షాలకు లక్ష్మీపురం పంచాయితీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రెండు వారాలు క్రితం నుండి గెడ్డలు ఉధృతి వల్ల జనజీవనం స్తంభించి పోయింది.. వారపు సంతకు వెళ్లి నిత్యావసర సరుకులు తీసుకొని రావడానికి 30 గ్రామాల గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. బైకులను డోలిమోత తీసుకొని వెళ్తున్నారు గిరిజనులు.

వాగులు ఉధృతి చూసి కొంతమంది గిరిజనులు వెనుతిరుతుండగా.. మరికొందరు ప్రాణాలకు తెగించి దాటుతున్నారు. అటు కోనసీమ జిల్లా లంక గ్రామాలలో నిత్యావసర సరుకులకు జనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇల్లు దాటి బయటకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు. చుట్టూ వరద నీరు చేరడంతో అయోమయం చెందుతున్నారు. చంటి పిల్లలకు కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కారణంగా రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 45 డివిజన్ లో ఇందిరా నగర్ కాలనీ జలదిగ్బంధంలో చిక్కుకుంది. వర్షంతో డ్రైనేజీలు పొంగిపొర్లి. మురికి నీరు ఇళ్లల్లోకి ప్రవేశించాయి. దుర్వాసన వెదజల్లడంతో స్థానికులు రోగాల బారిన పడుతున్నారు. మురికి నీళ్లు విషసర్పాలు తాండవించడంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. రాత్రి వేళలో బయటికి రావాలంటేనే భయపడిపోయే పరిస్థితి ఉంది. కనీసం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కానీ.. ప్రజా ప్రతినిధులు గానీ తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ప్రజలు ఆక్రందన పెడుతున్నారు. కూనవరం సంగమం వద్ద గోదావరి- శబరి నదులు ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తున్నాయి. కూనవరం మండలం టేకులబోరు వద్ద ఉదయ భాస్కర్ కాలనీ నీట మునిగడంతో కాలనీ వాసులను పునరావాస కేంద్రాలకు తరలించారు. కూనవరం పోలీస్ స్టేషన్‌ను వరదనీరు చుట్టుముట్టింది. కూనవరం మండలం పంద్రాజుపల్లి వద్ద ప్రధాన రహదారిపైన, కొండ రాజుపేట కాజువే పైన వరద నీరు ప్రవహిస్తోంది. వరద అంతకంతకూ పెరుగుతుండటంతో, ట్రాక్టర్లు,ఆటోలలో సామాన్లు సర్దుకుని ఇళ్లు ఖాళీ చేసి ప్రజలు వెళ్లిపోతున్నారు. కూనవరం మండలం పంద్రాజుపల్లి గ్రామం వద్ద రోడ్డుకి ఇరువైపులా వెదురు గుడారాలు వెలిశాయి. శబరి కొత్తగూడెం, కొండరాజు పేట గ్రామాలు వరద ముంపుకు గురవడంతో గిరిజనులు ఊరు ఖాళీ చేశారు. ఎత్తైన ప్రాంతాల వద్ద వెదురు కలపతో తయారుచేసుకున్న గుడారాలపై టారబాన్లు కప్పుకుని నివాసం ఉంటున్నారు. సుమారు 300 కుటుంబాలు తరలి వెళ్లాయి. ప్రతి సంవత్సరం ఇవే బాధలు పడుతున్నామని, పోలవరం పరిహారం ఇప్పిస్తే గిరిజనులు వెళ్లిపోతామంటున్నారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలు, వరదలతో విలీన మండలాల్లోని ప్రజల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఒక పక్క శబరి, మరోపక్క గోదావరి నదుల ఇక్కడి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇటు నదులు, అటు వాగులు పొంగి పొర్లుతున్నాయి. దీంతో ఎటు చూసినా వరద నీరు తప్ప వారికేమి కనపడట్లేదు. మొత్తంగా విలీన మండలాల్లోని ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. ఎడతెరిపి లేని వర్షాలతో అసలు ఏమౌతోందో తెలుసుకునే లోపే రాత్రికి రాత్రే వరద రూపంలో ఇళ్ల చుట్టూ నీరు చేరడం, అక్కడ్నుంచి ఎటైనా వెళ్దామంటే రోడ్లు కూడా వరద నీటితో మూసుకుపోవడం, వెరసి ఆలోచించుకునే సమయం కూడా వీరికివ్వకుండా ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి వరదలు. దీంతో దిక్కుతోచని స్థితిలో ఇంట్లో చేతికందిన తట్ట బుట్ట సర్దుకుని, ఇళ్లను నీటికొదిలేసి ఎత్తైన ప్రాంతాలకు తరలిపోయి తలదాచుకుంటున్నారు. తాజాగా కూనవరం, టేకులబోరు గ్రామాల్లోకి వరద నీరు రావడంతో వీరంతా నీటిలోనే ట్రాక్టర్ల సహాయంతో కోతులగుట్ట వరద సహాయక కేంద్రాలకు తరలివెళ్లారు. అక్కడున్న హాస్టల్స్, సచివాలయం భవనాల్లో తలదాచుకుంటున్నారు. ఎక్కడికక్కడే సామాన్లు పడేసి, వర్షంలో తడుస్తూ జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు. అడపా దడపా ఇచ్చే కూరగాయలు, ఉప్పు, పప్పు, బియ్యం వారికెటు సరిపోక అటు ఉండలేక ఇటు వెళ్లలేక లబోదిబోమంటున్నారు.మరో పక్క కూనవరం మండలంలోని కొండ్రాజుపేట,శబరి కొత్తగూడెం గ్రామాల్లోని గిరిజనుల కష్టాలు మరోలా ఉన్నాయి. ఈ రెండు గ్రామాలను వరద పూర్తిస్థాయిలో ముంచేస్తుంది. దీంతో సుమారు 300 కుటుంబాలు ప్రతి ఏటా ఊర్లు ఖాళీ చేసి పంద్రాజుపల్లి వద్ద రోడ్డు పక్కన గోదావరి పట్టని ప్రాంతానికి చేరుకున్నారు. దగ్గర్లోని అటవీ ప్రాంతం నుంచి వెదురు బొంగులు తెచ్చుకుని, వాటితో గుడారాలు నిర్మించుకున్నారు వాటిలో వర్షం కురవకుండా టార్పాలిన్లు కప్పుకుని, వాటిలో కుటుంబమంతా నివాసముంటున్నారు. ఈ క్రమంలో తిండి, నీరు ఉన్నా రాత్రి వేళల్లో కరెంటు లేకపోవడంతో పాములు, తేళ్లు కూడతాయేమో అని నిద్ర మానేసి బిక్కు బిక్కుమంటూ మెలకువతోనే గడిపేస్తున్నారు. వృద్దులు, చిన్న పిల్లలు, బాలింతలతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కష్టపడి సంపాదించడం, సంపాదించిన ఆస్తులు అన్నీ వరద పాలవ్వడంతో లబోదిబోమనడం వీరందరికి అలవాటుగా మారిపోయింది. కొన్ని దశాబ్దాలుగా వీరి బ్రతుకుల్లో మార్పు రాకపోగా రోజు రోజుకీ మరింత దయనీయంగా మారుతున్నాయి. నిత్యం వాహనాలు తిరిగే రోడ్లన్నీ నీటిలో మునిగిపోగా, మర పడవలపై ప్రయాణిస్తూ నీటిలో నానుతున్న తమ ఇళ్ళని చూసి కన్నీటి పర్యంతమవ్వడం వీరికి పరిపాటిగా మారిపోయింది. అసలు దీనంతటికి ప్రధాన కారణం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అని, ఇది ప్రారంభించాక బ్యాక్ వాటర్ ప్రభావంతో ప్రతి సంవత్సరం జులై, ఆగస్టు, సెప్టెంబర్ మూడు నెలలపాటు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వీరంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమకు న్యాయంగా రావాల్సిన పోలవరం పరిహారం ఇప్పిస్తే ఊరొదిలి వెళ్లిపోతామని విలీన మండలాల ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## శ్రీశైలం డ్యామ్‌కు భారీగా వరద..

### రెండు రోజుల్లో గేట్లు ఎత్తే అవకాశం

శ్రీశైలం డ్యామ్ క్రమంగా వరద పోటెత్తుతోంది.. తుంగభద్ర నది నుంచి భారీ ఎత్తున వరద వచ్చి శ్రీశైలం జలాశయంలో చేరుతోంది.. దీంతో..శ్రీశైలం ప్రాజెక్టులో గంటకు ఒక టీఎంసీ చొప్పున నీటిమట్టం పెరుగుతోంది.. తుంగభద్ర జలాశయంలో 28 గేట్ల ద్వారా లక్ష 3 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు అధికారులు.. పూర్తి స్థాయి నీటి మట్టం: 1633 అడుగులు కాగా.. ప్రస్తుతం నీటి మట్టం:1631.09 అడుగులు..ఇన్ ఫ్లో 1,24,361 క్యూసెక్కులు కాగా.. అవుట్ ఫ్లో 1,50,798 క్యూ సెక్కులు.. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 105.788 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం నీటి నిల్వ 98.218 టీఎంసీలు.. తుంగభద్ర నది పరివాహక ప్రాంతంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డ్యామ్ అధికారులు హెచ్చరికలు జారీచేశారు. తుంగభద్ర నుంచి నీటి విడుదల లక్షా 50 వేలకు పెంచే అవకాశం కూడా ఉంది. తుంగభద్ర నుంచి శ్రీశైలం డ్యామ్‌కు 3 లక్షల 40 వేల క్యూసెక్కుల వరద నీరు వస్తోంది.. రోజుకు 25 టీఎంసీల నీరు శ్రీశైలం జలాశయంలో చేరుతుందని నీటిపారుదల శాఖ అధికారులు లెక్కలు వేస్తున్నారు. నంద్యాల జిల్లా: శ్రీశైలం జలాశయానికి వరద ఉధృతి భారీగా పెరుగుతుంది.

# ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..**

ప్రధాని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు విస్తృతంగా వ్యాప్తి చెందేలా చూడాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. వీటిని సుపరిపాలనకు ఉదాహరణలుగా చూపాలన్నారు. సమాజంలోని వివిధ వర్గాలకు, ముఖ్యంగా పేదలకు సహాయం చేసేందుకు బీజేపీ పాలిత ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలను ప్రధాని ప్రస్తావించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రధాని నరేంద్ర మోడీ సహా బీజేపీ అగ్రనేతలు ఆదివారం వరుసగా రెండో రోజు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై లోతుగా చర్చించారు. 13 బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, 15 మంది డిప్యూటీ సీఎంలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ ముఖ్యమైన సమావేశంలో అయిదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని సాధించడంపై చర్చించారు. దీంతో పాటు నూతన విద్యా విధానంపై మాట్లాడారు. ఈ సమావేశంలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా హాజరై ప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. అదే సమయంలో.. బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా తమ రాష్ట్రాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పథకాలపై ప్రజెంటేషన్లు ఇచ్చారు. రెండు రోజుల 'ముఖ్యమంత్రి మండలి' శనివారం ప్రారంభమైన విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పేద సంక్షేమ పథకాలను తారుమారు చేయరాదని, పథకంలో ఎలాంటి తగ్గింపు చేయరాదని లేదా ఏమీ జోడించకూడదని ప్రధాని మోదీ సమావేశంలో అన్నారు. ఉదాహరణకు, ప్రధాన మంత్రి అన్న యోజన కింద, కేంద్ర ప్రభుత్వం ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి 5 కిలోల ధాన్యం ఇస్తోంది, అప్పుడు అంత ధాన్యం ఇవ్వాలి. ఇందులో ఏ ఆహార పదార్థాన్ని పెంచకూడదు, తగ్గించకూడదు. ఈ సందర్భంగా, 'అభివృద్ధి చెందిన భారతదేశం' లక్ష్యాన్ని సాధించడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య ఉమ్మడి సమన్వయంపై ప్రధాని మోడీ ఉద్ఘాటించారు. ముఖ్యమంత్రి మండలి సమావేశానికి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ (ఉత్తరప్రదేశ్), సిఎం హిమంత బిస్వా శర్మ (అస్సాం), సిఎం భజన్‌లాల్ శర్మ (రాజస్థాన్), సిఎం మోహన్ చరణ్ మాఝీ (ఒడిశా)తో పాటు మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, అరుణాచల్ ప్రదేశ్, గోవా, హర్యానా, మణిపూర్, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రులు హాజరయ్యారు.

# జర్నలిస్టులకు త్వరలో ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తాం

- టిడిపి నేత పత్తిపాటి పుల్లారావు
- జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- టిడిపి సీనియర్ నేత పట్టాభి
- తెలుగు జర్నలిస్ట్స్ ఫోరం ఒక బలమైన శక్తిగా ఎదగాలి
- రాజ్ న్యూస్ ఛానెల్ ఎండీ రాజేంద్ర ప్రసాద్

**విజయవాడ,సూర్యవాస్తవం, ప్రతినిధి:**
విజయవాడ కేంద్రంగా తెలుగు జర్నలిస్టు ఫోరం




ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పట్టాభి రాజ్ న్యూస్ ఛానల్ గ్రూప్ MDరాజేంద్రప్రసాద్ హాజరయ్యారు ఆంధ్రప్రదేశ్13 జిల్లాలలో ఉన్న సీనియర్ జర్నలిస్టులకు మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు సన్మానం చేశారు జర్నలిస్టు అంటే మా నాయకుడు చంద్రబాబు నాయుడు కి అమితమైన ప్రేమాభిమానాలు ఉన్నాయని గత ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలన చేశాడని జర్నలిస్టులపై దాడులు తో పాటు జర్నలిస్టుల గొంతును కూడా నొక్కేశాడని పత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారురాబోయే రోజుల్లో ఓటమి ప్రభుత్వం ద్వారా జర్నలిస్టులకు మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి నేపథ్యంలో అలా కాకుండా అక్రిడేషన్ ఉన్న ప్రతి జర్నలిస్టు కు ఇంటి స్థలాన్ని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు రాజ్ న్యూస్ ఛానల్ MD రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టులు హుందాతనంతో వ్యవహరించాలని నాయకులైనా వ్యాపారస్తులైనా వాళ్ళ వ్యక్తిగత జీవితాలకు పెద్దపీఠ వేయకుండాప్రజా సమస్యలపై జర్నలిస్టులు దృష్టి పెట్టాలని సూచించారు తెలుగు జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఆత్మీయ సమావేశానికి వచ్చిన ప్రతి జర్నలిస్టుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ లో ఉన్న 13 జిల్లాల నుంచి వచ్చిన సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు తెలుగు జర్నలిస్ట్ ఫోరం ప్రెసిడెంట్ ఈశ్వర్ చౌదరి మాట్లాడుతూ తెలుగు జర్నలిస్ట్స్ ఫోరం లో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి హెల్త్ స్కీమ్ కి సంబంధించిన పన్నెండు వందల యాభై రూపాయలు

స్థలాన్ని మంజూరు చేస్తామని పత్తిపాటి పుల్లారావు టీజేఎఫ్ నాయకులకు హామీ ఇచ్చారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పట్టాభి మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండాలని సూచించారు రెండు తెలుగు రాష్ట్రాల జర్నలిస్టులు అందరూ TJF ఆధ్వర్యంలో మహాశక్తిగా ఎదగాలని ర్నలిస్టులకు ఎలాంటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకు వస్తే నేరుగా ద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాల కేటాయింపులో జర్నలిస్టులపై అనేక ఆంక్షలు విధించిన



చినటువంటి 1,250 రూపాయలు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని వివరించారు కాకినాడ జిల్లాకు సంబంధించి TJF ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఉన్న అప్పాజీ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విజయవాడ కేంద్రంగా TJF తరపున పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నా మని వివరించారు ముఖ్యంగా రన్ ఫర్ క్యాపిటల్ పేరుతో అమరావతిలో భారీ ర్యాలీ నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని తెలియజేశారు అలాగే తెలుగు జర్నలిస్ట్స్ ఫోరంకి తన వంతుగా 75 వేల రూపాయలు విరాళం అందజేశారు తెలుగు జర్నలిస్ట్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి కోనేరు క్రాంతికుమార్ కూడా TJFకి 50 వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించారు.

టీజేఎఫ్ అందిస్తుందని వివరించారు తెలుగు జర్నలిస్ట్స్ ఫోరం రాబోయే రోజుల్లో మహా శక్తిగా ఎదుగుతుందని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న జర్నలిస్టులందరికీ ఒకే గూటికి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలియజేశారు తెలుగు జర్నలిస్ట్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి కోనేరు క్రాంతి కుమార్ మాట్లాడుతూ నిరంతరం వృత్తిలో భాగంగా బిజీ బిజీగా ఉండే జర్నలిస్టులకు TJF నిరంతరం అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు రాబోయే రోజుల్లో TJF లో సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్క జర్నలిస్టులకు హెల్త్ స్కీమ్ సంబంధం

# బాపట్ల జిల్లాలో ఘోర ప్రమాదం

## దైవ దర్శనానికి వెళ్తుండగా ట్రాక్టర్ బోల్తా ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

బాపట్ల జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కర్లపాలెం మండలంలోని యాజలిలో ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. అలాగే పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. దమన్నదారిలో దేవస్థానానికి ట్రాక్టర్ లో వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు గట్టువారిపాలెం వాసులుగా గుర్తించారు. వీరంతా కొండపాటూరు పోలెరమ్మ తల్లిని దర్శించుకునేందుకు ఉదయం బయలుదేరారు. దమన్నదారిలో ట్రాక్టర్ ఒక్కసారిగా అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాద సమయంలో ట్రాక్టర్‌లో 14 మంది ఉన్నట్లు గుర్తించారు. కొండపాటూరు పోలెరమ్మ తల్లి దేవస్థానం వెళ్తుండగా ప్రమాదం జరిగింది. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం




అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. ట్రాక్టర్ అతివేగమే ప్రమాదానికి కారణమని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. వాహనాలను నడుపుతున్న సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ప్రతీ ఒక్కరికి కుటుంబం ఉంటుందనే విషయం మర్చిపోవద్దని, డ్రైవర్లు కూడా మీ కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని వాహనాలను నడపాలన్నారు. అతివేగంతో వాహనాలను నడిపి ప్రమాదాలకు గురికావొద్దన్నారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# బ్రెజిల్ నుంచి విశాఖకు వచ్చిన డ్రగ్స్ పై విచారణ జరిపించాలి

**మొదటిపేజీ తరువాయి..**

హుదూద్ తుఫాన్ తర్వాత వైజాగ్ ల్యాండ్ రికార్డులపై అనేక ఆరోపణలు వచ్చాయని.. 2004నుంచి జరిగిన భూ అవకతవకలపై టీడీపీ హయాంలో వేసిన సిట్ నివేదికను బహిర్గతం చేయాలన్నారు. వైసీపీ హయాంలో వేసిన సిట్ నివేదిక కోసం ఒకటి రెండు సార్లు తాను ప్రయత్నం చేసినా సాధ్యం కాలేదన్నారు. సిట్ నివేదికను బహిర్గతం చేసి బాధ్యులు ఎవరో బయట పెట్టాలన్నారు. ప్రజలకు అపోహలు కలిగించే ప్రయత్నాలు ఆగాలని కోరుకుంటున్నామన్నారు. బీజేపీ అధ్యక్షురాలు, టీడీపీ స్నేహితులు సన్నిహితులకు చెందిన సంధ్యా ఆక్వా కంపెనీ దిగుమతి చేసిందని ఆరోపణలు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్‌పై సమగ్ర విచారణకు ప్రధాన మంత్రికి కూటమి ఎంపీలు లేఖ రాయాలని ఆయన కోరారు. 25 వేల కోట్ల డ్రగ్స్ వ్యవహారం విశాఖ ప్రతిష్టకు దెబ్బతీసేదన్నారు. ఈ వ్యవహారంపై క్లారిటీ ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేయాలని బొత్స సత్యనారాయణ సూచించారు. రెడ్ బుక్కో, బ్లూ బుక్కో, బ్లాక్ బుక్కో తర్వాత.. ముందు మీ చేతుల్లో ఉన్న బుక్కులు తెరిస్తే వైజాగ్ ల్యాండ్ స్కాంపై నిజాలు బయటకు వస్తాయన్నారు. 25వేల కోట్ల విలువైన డ్రగ్స్ విశాఖ పోర్టుకు వచ్చాయా%ళొ% లేదా అనేది తేలాలన్నారు. రేపు వైసీపీ ఎంపీలు పార్లమెంట్‌లో ప్రస్తావిస్తారని తెలిపారు. 45రోజుల పాలనలో జరిగిన హత్యలకు గురైన వాళ్ళ వివరాలను వెల్లడిస్తామన్నారు. 15వేల కోట్లు అప్పు, గ్రాంటా అనేది క్లారిటీ వుండాలని%ొ%.మాకు తెలిసి అది అప్పు అంటూ మాజీ మంత్రి పేర్కొన్నారు. విభజన హామీల కింద రావాలిసిన నిధులే వచ్చాయని ముఖ్యమంత్రి చెప్పడం వెనుక చాలా అర్థం ఉందన్నారు. రాజకీయాలలో చాలా మందిని కలుస్తారు.. అంత మాత్రాన పార్టీలు విలీనం అయిపోతాయా అంటూ వ్యాఖ్యానించారు. టీచర్ల బదిలీలు అక్రమాలు ఆరోపణలపై మాజీ మంత్రి బొత్స స్పందించారు. స్కూళ్ళు ఓపెన్ అయిన తర్వాతే బదిలీలు అమలులోకి రావాలని స్వయంగా తానే నోట్ పెట్టానని తెలిపారు.

# టెట్ ఆన్‌లైన్ దరఖాస్తు గడువు పొడిగింపు

**మొదటిపేజీ తరువాయి..**

ఇచ్చారు. అర్హులైన అభ్యర్థులు గడువు సమయం ముగిసేలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు విజయరామరాజు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో టెట్ పరీక్షకు 3,20,333 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు తెలిపారు. ఈ ఏడాది అక్టోబర్ 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో టెట్ పరీక్షలు జరగనున్నాయి. రోజుకు రెండు విడతల్లో ఈ పరీక్ష నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 22వ తేదీ నుంచి హాల్ టికెట్లు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని చెప్పారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని మైనార్టీ అభ్యర్థులకు టెట్ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ఓ ప్రకటనలో తెలిపారు. ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, బుద్ధులు, జైనులు వంటి తదితర మైనార్టీ వర్గాలకు చెందిన అభ్యర్థులకు ఉర్దూ, తెలుగు మీడియంలో ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా 19 శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మరోవైపు టెట్ 2024 పరీక్షకు ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఎడిట్ ఆప్షన్ అందుబాటులోకి తీసుకొచ్చింది. దరఖాస్తు సమయంలో ఏవైనా తప్పులు దొర్లితే వాటిని సరిచేసుకోవడానికి అవకాశం ఉంటుంది. టెట్ 2024 అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఎటువంటి తప్పులు లేకుండా దరఖాస్తులు సమర్పించాలని పాఠశాల విద్య డైరెక్టర్ విజయరామరాజు సూచించారు.

# తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కొత్త అధ్యక్షుడిగా భరత్ భూషణ్

**మొదటిపేజీ తరువాయి..**

సెక్టార్ నుంచి ఇచ్చారు. గతేడాది సినీ నిర్మాత దిల్ రాజుకు అవకాశం కల్పించారు. ఆయన పదవీ కాలం ముగియడంతో ఎన్నికలు నిర్వహించారు. రెండేళ్లకోసారి తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఎన్నికలు నిర్వహిస్తుంటారు. అధ్యక్ష పదవికి ఠాగూర్ మధు పోటీ చేశారు. ఇందులో భరత్ 29 ఓట్లు రాగా, ఠాగూర్ 17 ఓట్లు వచ్చాయి.మరోవైపు, ఉపాధ్యక్ష పదవికి అశోక్ కుమార్, వైవీఎస్ చౌదరి పోటీపడగా.. అశోక్ కుమార్ ఎన్నికయ్యారు. అశోక్ కుమార్‌కు 28 ఓట్లు.. వైవీఎస్ చౌదరికి 18 ఓట్లు పోలయ్యాయి. అయితే ఉపాధ్యక్షుడిగా నిర్మాతల నుంచి ఎన్నికలు జరిగాయి. అధ్యక్ష, ఉపాధ్యక్షుడిని 48 మంది సభ్యులు ఎన్నుకుంటారు. ఇందులో ప్రొడ్యూసర్లు, ఎగ్జిబ్యూటర్లు, డిస్ట్రిబ్యూటర్లు, స్టూడియో సెక్టార్‌లోని సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 46 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు.



# సంపాదకీయం

## మాట్లాడలేదంటే సమాధానం రాదు

రాజకీయాల్లో బుకాయింపులు, బెదరింపులు..ఎదురుదాడులు సర్వసాధారణమయ్యాయి. ఈ మధ్య ఇవి మరీ ఎక్కువయ్యాయి. బడ్జెట్ నిర్లక్ష్యంపై తెలంగాణ అసెంబ్లీలో సుదీర్ఘ చర్చ సందర్భంగా అనేక విషయాలు గమనించవచ్చు. ప్రధానంగా బిజెపి ఈ విషయంలో తన దురుసుతనాన్ని ప్రదర్శించింది. అసెంబ్లీలో బిజెపి పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభలో నిర్మలా సీతారామన్‌లు చేసిన వ్యాఖ్యలు చూస్తే ఇలాంటి నేతలను ఎన్నుకున్నందుకు సిగ్గుపడాలి. బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయా లేదా అన్నది ప్రధాన అంశం. ఈ విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఖుల్లంఖుల్లాగా తేలింది.. బడ్జెట్‌లో ఎక్కడా తెలంగాణకు కేటాయింపులు జరిగిన దాఖలాలు లేవు. ఈ విషయంపై మాట్లాడుకోవడంలో తప్పు లేదు. అసెబ్లీలో చర్చించుకోవడంలోనూ తప్పులేదు. ఇది ప్రజలకు సంబంధించిన వ్యవహారం. కాంగ్రెస్, బిజెపిలకు మధ్యనో లేదా, బిఆర్‌ఎస్ కాంగ్రెస్‌కు మధ్య వ్యవహారమో కాదు. ఇది నాలుగుకోట్ల తెలంగాణ ప్రజలకు సంబంధించిన వ్యవహారం. ఈ విషయంలో పార్టీల నేతలతంతా జావాబుదారీగా ఉండాల్సిందే. బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్ష ప్రదర్శించారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మొదటి నుంచి తెలంగాణ పట్ల కక్ష చూపిస్తున్నారని సిఎం రేవంత్ విమర్శించారు. కుర్చీని కాపాడుకునే విధంగా ఈ బడ్జెట్ ఉందని, బీహార్, ఎపిలను మాత్రమే ప్రధాని పట్టించు కున్నారని, ఇతర రాష్ట్రాలను పట్టించుకోలేదని సిఎం రేవంత్ విమర్శించారు. ఇండియా కూటమి నేతలు కూడా ఇదే విషయమై ఆందోళన చేశారు. రాష్ట్ర ఏర్పాటును అవమానించిన ప్రధాని మోడీ మొదటి నుంచి రాష్ట్రంపై కక్ష చూపిస్తున్నారని సిఎం రేవతం మండిపడడంలో తప్పులేదు. రాష్ట్ర మంత్రులతో కలిసి ఇప్పటికే 18 సార్లు కేంద్రాన్ని కలిసి విజ్ఞప్తి చేసినా, రాష్ట్రానికి న్యాయం చేయలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. 41లక్షల కోట్ల బడ్జెట్‌ను కేవలం ఎన్డీఏ మిత్ర పక్ష రాష్ట్రాలకే దోచిపెట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేయడంలో తప్పులేదు. అయితే దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చాలా అపహాస్యంగా ఉన్నాయి. ఢిల్లీకి వచ్చింది మాకోసం కాదు..కాంగ్రెస్ పెద్దలను కలవడానికే అని ఎద్దేవా చేయడం ఆయన సంకుచిత రాజకీయాలను బయటపెట్టింది. నిజానికి కేటాయింపులు జరిగాయని ఇప్పటికీ కేంద్రమంత్రి చెప్పలేక పోతున్నారు. జరిగితే ఎక్కడ ఎంతమొత్తం పెట్టారో చెప్పాలి. కానీ అలా చెప్పకుండా ఎదురుదాడికి దిగారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకాక కేంద్రంపై విమర్శలు చేస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని నడపడంలో తమ ప్రభుత్వ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం బురదజల్లే డ్రామాలు ఆడుతోందని ఆరోపించారు. కేసీఆర్ ఎలాగైతే వ్యవహరించారో అదే తరహాలో రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బాటలోనే నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తుండటం తెలంగాణ ప్రజల దురదృష్టమని తనదైన రాజకీయ విశ్లేషణ ఇచ్చుకున్నారు. రేవంత్ రెడ్డి వ్యవహరించిన తీరు తెలంగాణ ప్రజలందరినీ అవమానించేలా ఉందని కూడా మండిపడ్డారు. కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు లేవు సరికదా పాత పింఛన్లు కూడా ఇవ్వడం లేదని ఓ నిట్టూర్పు విడిచారు. ఎన్ని హామీలిచ్చారు..? ఏం చేశారో చెప్పమంటే చేతకాదు కానీ బడ్జెట్ పేరు చెప్పి అసెంబ్లీలో తీర్మానం పెడతారా? అని కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా కిషన్ రెడ్డి తన అక్కసునంతా ఇలా వెళ్లగక్కారు. అసలు బడ్జెట్‌లో కేటాయింపులు చేశారా లేదా అన్నదానికి మాత్రం సమాధానం చెప్పలేకపోయారు. బయ్యారం ఉక్కు విషయంలో అక్కడ లభించే ఐరన్ ఓర్ నాణ్యత అంత బాగాలేదని నిపుణులు చెప్పారని మెల్లగా సెలవిచ్చారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో దేశ భవిష్యత్తుకు సంబంధించిన అనేక రకాల కార్యక్రమాలను పొందుపర్చారని అన్నారు. నిజాంగా రోగమొకటి అయితే మందు మరోటి అన్నట్లుగా కిషన్ రెడ్డి సమాధానం ఉంది. ఇలాంటి సమాధానాలతో ప్రజలను మభ్యపెట్ట లేమని కేంద్రమంత్రి గుర్తించివుంటే బాగుండేది. ఇక అసెంబ్లీలో పార్టీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అయితే తీర్మానం తప్పని, వాకౌట్ చేశారు. అసెంబ్లీలో చర్చ పెట్టి తీర్మానాలు చేయడం తప్పని అన్నారు. పార్టీ ఆదేశాలతో ఆయన కూడా నిజాలు మాట్లాడలేక పోయారు. కేటాయింపులపై నిర్మలా సీతారామన్ కూడా తన అక్కసు వెళ్లగక్కారు. బడ్టెట్‌లో అన్ని రాష్ట్రాల పేర్లు ఎలా ప్రస్తావిస్తామన్న కొత్త వాదనను ప్రకటిం చారు. బడ్జెట్ అనేది అంకెల కూర్పు లేదా కేంద్ర ప్రభుత్వ శాఖల వారీ కేటాయింపుల వ్యవహారం మాత్రమే కాదు. అది కేంద్ర ప్రభుత్వ వ్యవహారశైలికి, భవిష్యత్ దార్శనికతకు సంకేతం. ఆ రకంగా రాబోయే ఐదేళ్లు తెలంగాణ పట్ల మోదీ ప్రభుత్వ తీరు ఎలా ఉంటుందనడానికి ఈ బడ్జెట్ ద్వారా స్పష్టం అయ్యింది. బడ్జెట్ అనంతరం జరిగిన చర్చల్లో బీజేపీ నాయకుల వాదన అత్యంత పేలవంగా ఉంది. ఈ బడ్జెట్ రాష్ట్రాల వారీ కేటాయింపులు కాదు, శాఖల వారి కేటాయింపులు అని సమర్థించుకోవడం దాటవేత వ్యవహారంగా చూడాలి. తెలంగాణ గురించి అడిగితే డొంక తిరుగుడు సమాధానం చెప్పడం దారుణం కాక మరోటి కాదు.విభజన చట్టం గురించి ప్రస్తావిస్తూ ఏపీ గురించి మాట్లాడిన కేంద్ర ఆర్థికమంత్రి తెలంగాణ వెనుకబడిన ప్రాంతాల గురించి ఎందుకు మాట్లాడలేదంటే సమాధానం రాదు. బిహార్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ప్రత్యేక నిధులు ఎందుకిచ్చారో..ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందో దేశమంతటికీ అర్థమైంది. నితీష్‌కుమార్, చంద్రబాబు నాయుడు దయాదాక్షిణ్యాల మీద మోడీ పదవి, పరువు నిలబడి ఉంది. ఆ విషయం బీజేపీ నాయకత్వానికి బాగా తెలుసు. అందుకే ఈ అదనపు వడ్డింపులు అన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. బీజేపీ గత వైఖరికీ నేటి పరిస్థితికీ ఉన్న తేడాను స్పష్టం చేసింది.తనకు తిరుగులేదని చాటుకున్న మోడీ ఇప్పుడు పిల్లిలాగా అణగిమణగి ఉండాల్సిందేనన్న విషయం బడ్జెట్ నిరూపించింది. ఈ విషయంలో నిజాలు అంగీకరించకుండా బిజెపి నేతలు ఇంకెంతో కాలం ఎదురుదాడికి దిగలేరు. దిగితే ప్రజలు ఎక్కడో ఒకచోట కర్రుకాల్చి వాతపెడతారని గుర్తించాలి. నిధులు కేటాయింపు అన్నది పార్టీల వ్యవహారం కాదు. అభివృద్ధి అన్నది ప్రజలకు సంబంధించినదిగా చూడాలి.



అనంతపురం, సూర్య వాస్తవం:
రాష్ట్ర ఆర్థిక , ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రినీ మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ స్థానిక రాంనగర్ లోని మంత్రి పట్టవులకేశవ్ నివాసంలో కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యార్థులకు ఇష్టారీతిన క్షవరం

ఖమ్మం..జిల్లా, కల్లూరు సూర్య వాస్తవం:
పాఠశాలకు జుత్తు పెంచుకుని వస్తున్నారని ఆగ్రహించిన ఓ ఉపాధ్యాయురాలు 20 మంది విద్యార్థులకు ఇష్టారీతిన క్షవరం చేశారు. దీంతో ఆగ్రహించిన పిల్లల తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి ఆందోళన నిర్వహించగా.. అధికారులు ఆమెను సస్పెండ్ చేశారు. ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పేరువంచ జిల్లా పరిషత్ పాఠశాలలో దిగుమర్తి శిరీష ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తిస్తున్నారు. బాగా జుత్తు పెంచుకుని వస్తున్నారని, కత్తిరించుకోవాలని పలుమార్లు విద్యార్థులను హెచ్చరించారు. వారు వినిపించుకోవడం లేదని శనివారం 9, 10 తరగతుల్లో ఐదుగురు చొప్పున, 8వ తరగతిలో నలుగురు, 6, 7 తరగతుల్లో ముగ్గురు చొప్పున విద్యార్థుల జుత్తును అడ్డదిడ్డంగా కత్తిరించారు. పిల్లలు మధ్యాహ్న భోజనం సమయంలో ఇంటికి వెళ్లగా.. గమనించిన తల్లిదండ్రులు ఆగ్రహంతో పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయురాలిని ఇదేమిటని ప్రశ్నించారు. విద్యార్థులు మంచి వేషధారణతో ఉండాలనే ఉద్దేశంతోనే కత్తిరించానని ఆమె తెలిపారు. దీంతో వారు ఆందోళన చేసి, పాఠశాల హెచ్‌ఎం సుదర్శన్ రావు కు ఫిర్యాదు చేశారు. చివరకు పోలీసులు అక్కడికి చేరుకొని వారిని సముదాయించారు. దీనిపై డీఈవో సోమశేఖరశర్మ స్పందించి ఉపాధ్యాయురాలు శిరీషను సస్పెండ్ చేశారు.



# మదనపల్లె లో కొనసాగుతున్న పోలీసుల సోదాలు

## ఒక్కొక్కటిగా బయటపడుతున్న వైకాపా నేతల బాగోతాలు

## తాజాగా మాజీ ఎమ్మెల్యే ఇంట్లో పోలీసులు సోదాలు

మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ :
మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో దస్త్రాల ఘటన కేసులో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. తాజాగా మదనపల్లె మాజీ ఎమ్మెల్యే నవాజ్ బాష ఇంట్లో సోదాలు చేపట్టేందుకు ఆదివారం ఉదయం ఆయన ఇంటికి పోలీసులు వెళ్లారు. ఇంటికి తాళాలు వేసి ఉండటానికి గమనించి ఫోన్ ద్వారా సంప్రదించి సమాచారం అందించారు. తన కుటుంబ సభ్యులతో సహా బెంగళూరు వెళ్లానని సాయంత్రానికల్లా మదనపల్లెకు చేరుకుని ఏ విషయంలో నైనా మీకు సహకరిస్తానని చెప్పడంతో సాయంత్రం వరకు వేచి చూశారు. సాయంత్రం మాజీ ఎమ్మెల్యే నవాజ్ భాష స్వగృహానికి చేరుకోవడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అనంతరం ఆయన ఇంట్లో వివిధ రికార్డులను పరిశీలించి, తనిఖీలు చేపట్టారు. కవర్ చేయడానికి వెళ్లిన మీడియా ప్రతినిధులను లోనికి అనుమతించకుండా బయటే నిలిపివేశారు. ఇదిలా ఉండగా మాజీ ఎమ్మెల్యే నవాజ్ భాషా పై పలు అవినీతి ఆరోపణలు వెళ్లువెత్తుతున్నాయి. ఎమ్మెల్యేగా ఎన్నికైన తొలినాళ్లలోనే విలువైన భూముల పై కన్నేసి, కొన్ని భూములను హస్తగతం చేసుకున్నాడని, ముఖ్యంగా వక్ఫ్ భూములను సైతం కొన్నింటిని పేర్లు మార్చి తన బినామీ పేర్లమీద రిజిస్టర్ చేయించుకున్నాడన్న ఆరోపణలు ఉన్నాయి. ఇవే కాకుండా 22 ఏ భూముల పైన కన్నేసిన నవాజ్ భాష ప్రభుత్వ భూములు, నిషేధిత, డీకేటి భూములను సైతం ఆక్రమించుకుని తన అనునాయులతో భారీ వెంచర్లు వేసినట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. ఇదిలా ఉండగా వైకాపా ప్రభుత్వంలో వలసపల్లి పంచాయతీలో లారీ అసోసియేషన్ పేరుతో సుమారు 8 ఎకరాలకు పైగా 200 కోట్ల విలువ చేసే భూములను కాజేసేందుకు విశ్వ ప్రయత్నం చేసి, తనకు అనుకూలమైన రెవెన్యూ అధికారులను నియమించుకుని ఆ దిశగా ఫైళ్లు మూవ్ చేసి, ఇప్పటికే ఆ భూములను హస్తగతం చేసుకున్నాడన్న ఆరోపణలు ఉన్నాయి. ఆ విషయాన్ని అదే పార్టీలో ఉన్న వలసపల్లి సర్పంచ్ తనయుడు, వైకాపా నాయకుడు నాగరాజు రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి మరీ బహిరంగంగానే విమర్శించారు. ఇదివరకే వైకాపా నాయకులు, సానుభూతిపరులు, మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరులుగా ముద్ర వేసుకున్న మదనపల్లె మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా వెంకట చలపతి, మిట్టపల్లె సర్పంచ్ భర్త బండపల్లి అక్కులప్పలను పోలీసులు స్టేషన్ పిలిపించి విచారించారు. వారి ఇళ్లల్లో సోదాలు చేపట్టి పలు రికార్డులు, కంప్యూటర్లను స్వాధీనం చేసుకున్నారు. విచారణ అనంతరం తదుపరి విచారణకు సహకరించాలని, పిలిచినప్పుడు తప్పక రావాలని, పోలీసు అనుమతి లేనిదే మదనపల్లె విడిచి వెళ్లకూడని షరతులతో కూడిన నోటీసులు ఇచ్చి పంపించవేశారు. మరో వైసీపీ నాయకులు బాబ్జాన్ అందుబాటులో లేకపోవడంతో అతని కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. భూ కబ్జాలు, భూములను అన్యాక్రాంతం చేసుకోవడంతో పాటు పెద్ద ఎత్తున 22ఎ భూముల కుంభ కోణంలో ప్రధాన పాత్రదారుడిగా ఆరోపణలు ఎదొర్కొంటున్న వారిలో ముందు వరుసలో ఉన్న రైస్ మిల్ మాధవరెడ్డి పరారీలో ఉండడంతో గాలింపులు చేపడుతున్నట్లు పోలీసుల ద్వారా తెలుస్తోంది. అయితే విచారణకు ఎక్కడ భంగం వాటిల్లుతుందోనని రైస్ మిల్ మాధవరెడ్డి పోలీసుల అదుపులోనే ఉన్న పరారీలో ఉన్నట్లు పోలీసులే ప్రచారం చేస్తున్నట్లు కూడా గుసగుసలు వినపడుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ వరుసగా వైకాపా నేతల ఇళ్లల్లో పోలీసులు సోదాలు చేపట్టడం, పలు రికార్డులు స్వాధీనం చేసుకోవడం, తాజాగా మాజీ ఎమ్మెల్యే నవాజ్ భాషా ఇంట్లో కూడా సోదాలు నిర్వహిస్తుండడంతో వైకాపా నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ముఖ్యంగా గతంలో రియల్టర్లుగా కొనసాగినవారు, భారీ వెంచర్లు వేసి ప్రభుత్వ, డీకేటీ భూముల వివాదాల్లో తల దూర్చిన వారు ఇప్పటికే పట్టణం వదిలి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఇందులో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తట్టి శ్రీనివాసులరెడ్డి బారీ వెంచర్లు వేసి మాజి ఎమ్మెల్యే నవాజ్ బాష కు బినామిగా ఉన్నాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తట్టి శ్రీనివాసుల రెడ్డి మదనపల్లె ను విడిచి వెళ్లిపోవడం ఇందుకు ఊతమిస్తోంది. పెద్ద ఎత్తున భూ అక్రమణలు జరగడం వెనుక అసలు సూత్రధారి ఎవరు అన్నది తెలియాల్సి ఉంది. ఇప్పటికే సబ్ కలెక్టర్ కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన సిసోడియాకు బాధితులు 400 కు పైగా అర్జీలను నేరుగా ఆయనకే చేర్చారు. తదుపరి రెండు రోజులు మరో 100



మంది బాధితులు అర్జీలను సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేర్చారు. అన్ని అర్జీలలోను గత వైకాపా ప్రభుత్వ హయాంలో తమ భూములను బలవంతంగా లాక్కున్నారని, ఆక్రమించుకున్నారని, దౌర్జన్యం చేసి కబ్జాలు చేశారని వైకాపా నేతలు, మాజి మంత్రి పెద్దిరెడ్డి అనుచరులపైన ఆరోపణలు గుప్పిస్తూ అర్జీలు ఇచ్చినట్లు స్వయంగా విచారణాధికారి, రెవెన్యూ ఛీఫ్ సెక్రటరీ సిసోడియానే ప్రకటించడం గమనార్హం. దీంతో పోలీసులు వరుసగా వైకాపా నేతల ఇళ్లల్లో సోదాలను ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢిల్లీ పర్యటన ముగించుకొని నేడు రాష్ట్రానికి చేరుకోనున్న నేపథ్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయ ఘటన కేసులో కీలకమైన పరిణామాలు చోటు చేసుకునే అవకాశాలు కనబడుతున్నాయి. ఇదివరకే విచారణ ఎదొర్కొంటున్న పూర్వపు ఆర్డీవోలు మురళి, హరిప్రసాద్,దస్త్రాల దహన ఘటనకు మూల కారకుడిఅ భావిస్తున్న సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజ లను సస్పెండ్ చేయడంతో పాటు అరెస్టు చేసే అవకాశాలు కూడా కనబడుతున్నాయి. ఆ తదుపరి మిగతా వారిపై చర్యలకు ఉపక్రమించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. మదనపల్లె లో జరిగిన ఘటన కు నేటితో తొమ్మిది రోజులు కావస్తున్న నేపథ్యంలో ఇంతవరకు దర్యాప్తు, విచారణకే పరిమితం కావడం, ఎవరిపైనా చర్యలు తీసుకోకపోవడం, ఈ దుశ్చర్యకు వీరే బాధ్యులని ప్రకటించకపోవడంతో ఈ ఘటనకు తెర ఎప్పుడు పడుతుందోనని రాష్ట్రం యావత్తు ఎదురుచూస్తోంది.

**తంబళ్లపల్లె ఎమ్మెల్యే ఇంట్లోను పోలీసుల సోదాలు**

తంబళ్లపల్లె ఎమ్మెల్యే, మాజి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోదరుడు ద్వారకనాథరెడ్డి స్వగృహం తంబళ్లపల్లె లో శనివారం రాత్రి, ఆదివారం పగలు సోదాలు చేపట్టారు.అంతే కాకుండా పలు ప్రాంతాల్లో ఉన్న ఆయన కార్యాలయాల్లో, ముఖ్య అనుచరుల ఇళ్లల్లో సైతం సోదాలు చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెడ్డి కార్యాలయాల్లో, కంపెనీల్లో, వివిధ ప్రాంతాల్లో గృహాలలో పోలీసులు సోదాలు చేపడుతున్నారు.వీలైనంత త్వరగా ఈ కేసును ఛేదించేందుకు రెవెన్యూ శాఖ ముఖ్యాధికారులు, పోలీసు ఉన్నతాధికారులు ఇప్పటికే నివేదికలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

# జగనన్నా.. ఇంత పిరికితనమా?

మొదటిపేజీ తరువాయి..

అసెంబ్లీకి పోకుండా ప్రజాస్వామ్యాన్ని హేళన చేయడం



దివాళాకోరుతనమ్నారు. ఎమ్మెల్యేగా గెలిచింది చట్టసభల్లో ప్రజల గొంతుక అవ్వడానికా.. లేక మీడియా ముందు సొంత డబ్బా కొట్టుకోవడానికా? అంటూ ప్రశ్నించారు. ఐదేళ్ల పాలన అంతా అవినీతి, దోపిడి అని%‌% రాష్ట్రాన్ని మీరు అప్పుల కుప్ప చేసి పెట్టారని విమర్శించారు షర్మిల. నిండు సభలో అధికార పక్షం శ్వేతపత్రాలు విడుదల చేస్తుంటే.. తాపీగా ప్యాలెస్‌లో కూర్చుని మీడియా మీట్‌లు పెట్టడానికి కాదు ప్రజలు మిమ్మల్ని %మీరూ%ను చేసిందని హితవు పలికారు. గత మీ పాలనపై విమర్శలకు, అసెంబ్లీలో ఆన్ రికార్డు సమాధానం ఇచ్చుకునే బాధ్యత మీది కాదా..? ప్రజలకు అన్యాయం జరిగితే అధికార పక్షాన్ని ఫ్లోర్ అఫ్ ది హౌస్‌లో ప్రశ్నించే బాధ్యత మీది కాదా? అంటూ ఘాటుగా ప్రశ్నించారు. అసెంబ్లీకి పోనని చెప్పే మీరు, ప్రతిపక్ష హోదాకే కాదు, ఎమ్మెల్యే హోదాకు కూడా అర్హులు కారని సూచించారు. వెంటనే రాజీనామా చేయండి!! బడికి పోను అనే పిల్లోడికి టీసీ ఇచ్చి ఇంటికి పంపిస్తారు. ఆఫీసుకు పోననే పనిదొంగను వెంటనే పని లోంచి పీకేస్తారు. ప్రజాతీర్పును గౌరవించకుండా, అసెంబ్లీకి పోను అంటూ గౌరవ సభను అవమానించిన వాళ్లకు ఎమ్మెల్యేగా ఉండే అర్హత లేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పోనప్పుడు మీరు ఆఫ్రికా అడవులకు పోతారో.. అంటార్కిటికా మంచులోకే పోతారో ఎవడికి కావాలి అప్పుడు. అసెంబ్లీకి పోని జగన్ అండ్ కో తక్షణం మీ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయాలని" ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు వైఎస్ షర్మిల.

# కొత్త చుట్టాలపై అవగాహన అవసరం: కోడుమూరు సిఐ మన్సూరుద్దీన్

కోడుమూరు (సూర్య వాస్తవం):
దేశంలోని నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోడుమూరు సిఐ మన్సూరుద్దీన్ అన్నారు.భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బి.ఎన్.ఎస్.ఎస్), భారతీయ న్యాయ సంహిత (బి.ఎన్.ఎస్), భారతీయ సాక్ష్యా అధినియం (బి.ఎస్.ఎ) చట్టాలపై, పాత, కొత్త చట్టాల పై కోడుమూరు, గూడూరు గ్రామంలో ఆయన అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎస్సై బాల నరసింహులు గూడూరు ఎస్సై ఎన్ హనుమంతయ్య తదితరులు పాల్గొన్నారు



# ఢిల్లీలోముగ్గురు సివిల్స్ అభ్యర్థులు మృతి

న్యూ ఢిల్లీ :జులై 28
ఢిల్లీలో కురిసిన భారీ వర్షం విషాదాన్ని నింపింది. సెంట్రల్ ఢిల్లీలోని ఓ సివిల్స్ సర్వీస్ కోచింగ్ సెంటర్ లోకి భారీగా వరద నీరు వచ్చిం ది. కోచింగ్ సెంటర్ భవనం బేస్ మెంట్లోకి వరద నీరు చేరడంతో ముగ్గురు అభ్యర్థులు మరణించారు. సమాచారం అందుకున్న సిబ్బంది సహాయక చర్యలు చేపట్టింది. ముగ్గురి డెడ్ బాడీలను వెలికి



తీశారు. అయితే ప్రాథమిక సమాచారం ప్రకారం కోచింగ్ సెంటర్ బేస్ మెంట్లో ఉన్న లైబ్రరీలో చదువుతుం డగా..ఒక్కసారిగా వరద పోటెత్తినట్లు తెలుస్తోంది. పలువురు అభ్యర్థులు తాళ్ల సాయంతో రక్షించారు. శనివారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఓల్డ్ రాజిందర్ నగర్ లో ఉణ్న ఐఏఎస్ స్టడీ సెంటర్ ఈ ఘటన జరిగింది.

వెంటనే 5 ఫైరింజన్లు ఘట నాస్థలానికి చేరుకున్నాయి. ఎన్డీఆర్ఎఫ్ స్థానిక పోలీసులు కలిసి చేపట్టిన సహాయక చర్యలతో ఇద్దరు మహిళ అభ్యర్థులు, ఒక యువకుని డెడ్ బాడీలను వెలికితీసినట్లు తెలిపారు. ఈ ఘటనపై 24 గంటల్లోగా నివేదిక ఇవ్వాలని ఢిల్లీ మంత్రి అతీషి ఆదేశాలు జారీ చేశారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు.

# వ్యాపారి బరితెగింపు

**మటన్ ముసుగులో కుక్కమాంసం విక్రయాలు?**
**రాజస్థాన్ టూ బెంగుళూరు.?**
**బెంగళూరులోని కొన్ని హొటళ్లకు కుక్క మాంసం సరఫరా అవుతోందంటూ ఆరోపణలు**
**రాజస్థాన్ నుంచి రైళ్లలో తీసుకువస్తున్నట్టు తెలిపిన కొన్ని సంఘాలు**
**మటన్ లో కుక్క మాంసం కలిపి వడ్డిస్తున్నారన్న హిందుత్వ కార్యకర్త పునీత్ కేరేహళ్లి**

బెంగళూరులోని కొన్ని హెూటళ్లకు కుక్క మాంసం సరఫరా అవుతోందన్న ఆరోపణలపై కర్ణాటక ప్రభుత్వం స్పందించింది. వెంటనే సంబంధిత అధికార వర్గాలను అప్రమత్తం చేసింది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు బెంగళూరు రైల్వే స్టేషన్ లో భారీ మొత్తంలో మాంసం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఆ మాంసం నమూనాలను ఫుడ్ లేబొరేటరీకి పంపించారు. ఆ ప్యాకెట్లలో ఉన్నది కుక్క మాంసమా? కాదా? అనేది నిర్ధారించనున్నారు. రాజస్థాన్ నుంచి కుక్క మాంసం తీసుకువచ్చి, బెంగళూరులోని కొన్ని హెూటళ్లకు సరఫరా చేస్తున్నారని కొన్ని సంఘాలు నిన్న



ఆరోపించాయి. దాంతో కర్ణాటక ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ (ఎఫ్ఎస్ఎస్ఏ) అధికారులు, పోలీసులు బెంగళూరు రైల్వే స్టేషన్ లో తనిఖీలు చేపట్టారు. రాజస్థాన్ నుంచి వచ్చిన ఓ రైలు నుంచి 90 అనుమానాస్పద పార్శిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వాటిని తెరిచి చూడగా, జంతు మాంసం ఉన్నట్టు గుర్తించారు. ఆ మాంసం శాంపిళ్లను ఫుడ్ లేబొరేటరీకి పంపించారు. అది కుక్క మాంసమే అయితే తదుపరి చర్యలు ఉంటాయని అధికారులు తెలిపారు. కాగా, బెంగళూరు హెూటళ్లలో మటన్ లో కుక్క మాంసం కలిపి వడ్డిస్తున్నారంటూ హిందుత్వ కార్యకర్త పునీత్ కేరేహళ్లి, ఇతరులు బెంగళూరులోని మెజెస్టిక్ రైల్వే స్టేషన్ వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. నిరసనలు చేపట్టిన వారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు. విధుల్లో ఉన్న పోలీస్ అధికారులను అడ్డుకున్నారంటూ వారిపై కేసులు నమోదు చేశారు

# మాట నిలబెట్టుకున్న జననేత

- చెప్పులు కుట్టే మెషీన్ను బహుమతిగా ఇచ్చిన రాహూల్ గాంధీ

రెండు రోజుల క్రితం యూపీలోని సుల్తానాపూర్లో ఓ చెప్పులు కుట్టే వ్యక్తితో రాహుల్





ముచ్చటించిన సంగతి తెలిసిందే. ఆ వ్యక్తికి నిన్న రాహుల్ చెప్పులు కుట్టే మెషీన్ను బహుమతిగా పంపారు.ఈ విషయాన్ని వెల్లడిస్తూ 'చెప్పులు కుట్టే రామ్చేత్ సమస్యలను జననాయక్ రాహుల్ గాంధీ అర్థం చేసుకున్నారు. అతనికి చెప్పులు కుట్టే యంత్రం పంపారు. ఇది అతని పనిని సులభం చేస్తుంది' అని కాంగ్రెస్ పార్టీ ట్వీట్ చేసింది

## అమరజీవుల ఆశయ సాధనకై ఉద్యమిద్దాం

సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్

నంద్యాల (సూర్య వాస్తవం): చారుమజుందార్ 52 వ వర్ధంతి, సందర్భంగా సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు నంద్యాల పట్టణంలో చారుమజుందారు 50 వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం గాలి రవిరాజ్



మాట్లాడుతూ విప్లవ కమ్యూనిస్ట్ ఉద్యమంలో మేరు శిఖరమైన చారుమజుందారు అమరులైనా ఆదివారం చారిత్రక ప్రాధాన్యం కలిగిన రోజుగా నిలిచి పోయిందన్నారు. మనువాద ఫాసిస్ట్ పాలకుల దూర్మార్గ పాలనకు దేశవ్యాప్తంగా ప్రజా స్వామ్య శక్తులతో కలిసి పోరాడాలని ఆయన అన్నారు సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ ప్రజా ఉద్యమ నిర్మాణంలో బలమైన శక్తిగా ఏర్పడి ప్రజల ఆమోదం పొందగలిగిన పార్టీ గా నిలపాలని నూతన పరిస్థితులలో నూతన అనుభవాలతో పురోగమించ గలగడమే విప్లవ ప్రవంతుల విబేధాలలకు పరిష్కార మార్గం అవుతుందాన్నారు. ఇప్పుడు వున్నా ప్రజా స్వామ్య శక్తులతో అక్రమ దూర్మాగ అన్యాయ పాలనకు వ్యతిరేకంగా పోరాడడమే మన తక్షణ కర్తవ్యం అన్నారు .ఆదివారం నాడు చారుమాజుందార్ అమర వీరులను స్మరించడమంటే మనువాద ఫాసిస్ట్ కార్పొరేట్ పాలకులకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్య పరచాలన్నారు.

## అమ్మవారిశాలలో ముగిసిన మల్లాది వేంకట రామనాథశర్మ ప్రవచనాలు

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): స్థానిక శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో ఆదివారం బ్రహ్మశ్రీ మాల్లాది వెంకట రామనాథశర్మ




శివపురాణం, రామాయణం, భాగవత పురాణాల్లోని శివకళ్యాణం, సీతాకళ్యాణం, రుక్మిణీ కళ్యాణంల గురించి ఆధ్యాత్మిక ప్రవచనాలు చేశారు. ఆదిదంపతులైన పార్వతీ పరమేశ్వరులు మనకు ఆదర్శమన్నారు. దంపతులమధ్య మోహం కాకుండా ప్రేమాభిమానాలు, అన్యోన్యత ముఖ్యమని, ఇవి లేకనే నేటి సమాజంలో వివాహ వ్యవస్థ దెబ్బతింటోందన్నారు. సీతారాములు మనకు కుటుంబ ధర్మానికి ఆదర్శంగా నిలుస్తారని. ధర్మాచరణలో భార్యాభర్తలు కలిసి అడుగు వేయాలని తెలిపారు. శ్రీకృష్ణుడు సాక్ష్యాత్తు జగద్గురు అయినప్పటకి గృహస్తధర్మానికి ప్రాధాన్యత ఇచ్చి రుక్మిణి దేవిని వివాహం చేసుకున్నాడన్నారు. భార్యాభర్తల దాంపత్యం గురించి, వివాహ వ్యవస్థ ప్రాధాన్యత గురించి వివరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు బుశెట్టి రామ్మోహనరావు. ఉపాధ్యక్షుడు జొన్నలగడ్డల రవీంద్రబాబు, కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యంపై పోలీస్ యంత్రాంగం ఉక్కుపాదం

కోడుమూరు (సూర్య వాస్తవం): కోడుమూరు పరిధిలో అక్రమంగా రవాణా అవుతున్న మద్యాన్ని సీజ్ చేసిన సెబ్ పోలీసులు సరకు మొత్తాన్ని లైన్ గా పేర్చి, ట్రాక్టర్ తో తొక్కించి



ధ్వంసం చేశారు. కర్నూలు జిల్లా కోడుమూరులో అక్రమ మద్యంపై పోలీస్ యంత్రాంగం ఉక్కుపాదం మోపింది. ఈ మేరకు పట్టకున్న అక్రమ మద్యం సీసాలను ఆదివారం నాడు సబ్ సూపరింటెంట్ రవికుమార్ ఆధ్వర్యంలో అక్రమ మద్యాన్ని ధ్వంసం చేశారు.

## ఏపీలో భూముల అన్యాక్రాంతంపై సీఎంతో మాట్లాడుతా

చంద్రబాబు శ్వేతపత్రాలు, జగన్ ప్రకటనలతో ప్రజలు అయోమయంలో ఉన్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆరోపించారు. ఏ రంగంలో దేశ అభివృద్ధి జరిగిందో సీనియర్ నాయకుడు చంద్రబాబు చెప్పాలని అన్నారు. 1.2 లక్షల రైతుల ఆత్మహత్యలు చేసుకుంటే అభివృద్ధి అని ఎలా చెపుతారని ప్రశ్నించారు. 40% గ్రాడ్యుయేట్లు ఉద్యోగాలు లేకుండా తిరుగుతున్నారు.. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం రికార్డులు దగ్ధం కారణంగా హైలైట్ అయిందన్నారు. బద్వేలు నియోజకవర్గంలోనే 30 వేల ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయని ఆరోపణ ఉందని రామకృష్ణ తెలిపారు. మదనపల్లె మాత్రమే కాదు.. మిగతా అన్ని చోట్లా ప్రభుత్వం పరిశీలించాలని ఆయన కోరారు. సీనియర్ ఐఏఎస్ అధికారితో రాష్ట్ర వ్యాప్తంగా భూముల అన్యాక్రాంతం పై సమగ్ర విచారణ జరపాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. జూలై 31న సీఎం చంద్రబాబును భూముల అన్యాక్రాంతంపై కలవాలని నిర్ణయించామని తెలిపారు. పదేళ్ళ పాలనలో అవినీతి తగ్గిందా.. పారిపోయిన వాళ్ళను తెచ్చి శిక్షించారా అని ప్రశ్నించారు. మోడీ అధికారంలోకి వచ్చాక ఇండియా పేదరికంలో నంబర్ 1 అయిందని ఆరోపించారు. రాష్ట్రంలో అప్పు పై చంద్రబాబు, యనమల, జగన్, బుగ్గన రకరకాలుగా చెపుతున్నారన్నారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో భావోద్వేగాల అదుపుపై ఆధ్యాత్మిక సదస్సు

రాయచోటి సూర్య వాస్తవం





అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో, కడప నగరానికి చెందిన చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో ట్రాన్సార్మ్ ఇండియన్ టు ట్రాన్సార్మ్ ఇండియా అంశంపై మూడు రోజుల ఆధ్యాత్మిక అవగాహన సదస్సును నిర్వహించారు. మూడవ రోజు ఆదివారం నాడు చిన్మయ మిషన్ ప్రెసిడెంట్ శ్రీ తురియానంద సరస్వతి మానసిక ప్రశాంతత మరియు భావోద్వేగాల అదుపుపై విద్యార్థినీ విద్యార్థులకు సూక్ష్మ రీతిలో వివరించారు. ప్రతి విద్యార్థి కోపం, బాధ ,ఆనందం, ప్రేమ ,జాలి దయ వంటి భావోద్వేగాలకు లోనవుతారని, కానీ వీటిని పరిసరాలకు, సమయ సందర్భాలకు అనుగుణంగా మలుచుకుని మంచి నడవడికతో అడుగులు వేయాలని సూచించారు. ప్రతి మనిషి ఎదుగుదలకు కోపం శత్రువు అని దీనిని జయించడానికి వివిధ మార్గాలను సూచిస్తూ కోపం రాగానే అవును నేను అనవసరంగా కోప్పడుతున్నాను ఇది నాకు మంచిది కాదు అని అంగీకరించడం, ఆగ్రహం తెప్పించిన విషయము నుండి దృష్టిని మళ్లించడం, కళ్ళను మూసుకొని దీర్ఘ శ్వాస చేయడం, జీవితంలో మీరేం చేస్తున్నారో మనోదృశ్య చిత్రణ చేసుకోవడం, తీరిక తీసుకొని బొమ్మలు వేయడం ఆడటం సంగీతం వినడం వంటి సృజనాత్మక పనులు చేయడం మంచి ఆహారం తీసుకుని వ్యాయామం చేయడం ద్వారా మానసిక శారీరక ఆరోగ్యం చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్మయ మిషన్ సభ్యులు, రాయచోటి పట్టణ సిఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, షిరిడి సాయి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు మరియు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముందు హాజరైన విద్యార్థులందరికీ శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల యజమాన్యం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## లయన్స్ క్లబ్ సేవలు అపూర్వం

రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి ప్రసాద్ బాబు, డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి

అన్నమయ్య సూర్య వాస్తవం

రాయచోటి పట్టణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ సంస్థ ఆపదలో ఉన్న ప్రజలకు నిరుపేదలకు చేస్తున్న సేవలు అపూర్వమని రాష్ట్రతెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు మంత్రి రాంప్రసాద్







రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి లు కొనియాడారు లయన్స్ క్లబ్ సభ్యులు దాతల నుంచి విరాళాలు స్వీకరించి ప్రజలకు సహాయపడడం అభినందనీయమన్నారు సభ్యులు ఎవరు ప్రతిఫలం ఆశించకుండా తోటి మానవులకు సహాయపడాలని లక్ష్యంతో ఈ సంస్థలో పనిచేయడం హర్షించదగ్గ విషయం అన్నారు సమావేశంలో డాక్టర్లు భయ్యా రెడ్డి సంగమ్మలు మాట్లాడుతూ మనము సంపాదించిన సంపదలో పేదవారికి సహాయం కొంత భాగం చేయాలని అప్పుడే మానవ జన్మకు సార్థకత లభిస్తుందన్నారు సమావేశంలో ఎం జె ఎఫ్ లయన్ జే ఆర్ చంద్ర ప్రకాష్ రావు సుధాకర్ రెడ్డి చిన్నపరెడ్డి రమేష్ నాథ్ రెడ్డిలు లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను సమావేశంలో వివరించారు సమావేశంలో మానవతా సంస్థ చైర్మన్ శివ గంగిరెడ్డి లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు హరినాథ్ రెడ్డి అశోక్ రెడ్డి డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి డాక్టర్ కీర్తి రెడ్డి విజయ కుమారి లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు మట్లి సర్పంచ్ న నాగార్జున ఆచారి జోన్ చైర్మన్ మహమ్మద్ సభ్యులు ప్రసంగించారు

**లయన్స్ క్లబ్ అధ్యక్షుడుగా పి శివారెడ్డి**


రాయచోటి పట్టణం లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా పి శివారెడ్డి కార్యదర్శిగా ఇమ్దాద్ అహ్మద్ కోశాధికారిగా జి కిషోర్ కుమార్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు శివారెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ కార్యక్రమాల పట్ల అంకితభావంతో పనిచేస్తానని కులమతాలకతీతంగా పేదవారికి సహాయం చేయడానికి లయన్స్ క్లబ్ ద్వారా అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు

## కేసీ కెనాల్, తెలుగు గంగ రైతుల్లో చిగురిస్తున్న ఆశలు..!

– శ్రీశైలం డ్యాం నీటితో కలకల

దువ్వూరు,సూర్య వాస్తవం : కడప –కర్నూలు జిల్లాలకు ప్రధాన నీటి వనరులు అయిన కేసీ కాలువకు, తెలుగు గంగ డ్యాములకు ఈ ఏడాది నీరు వస్తుందనే ఆశతో మండల రైతులు ఉన్నారు. ప్రస్తుతం శ్రీశైలం రిజర్వాయర్ నందు ఆదివారం సాయంత్రం కు సుమారు 873 అడుగులకు నీటి మట్టం చేరడంతో కేసీ, తెలుగుగంగ రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. కడప, కర్నూలు జిల్లాలోని





ప్రధాన నీటి వనరులు అయిన కేసీ కెనాల్ కు, తెలుగు గంగ డ్యాంకు నీరు రావాలంటే శ్రీశైలం ప్రాజెక్టు ద్వారానే నీరు రావాలి. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టకు వస్తున్న వరద నీటితో కేసీ రైతులు నీళ్లు వస్తాయనే ఆశతో ఉన్నారు. శ్రీశైలంకు పై బాగాన ఉన్న తుంగభద్ర, ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల ప్రాజెక్టులు పూర్తిగా నిండి కింద ఉన్న శ్రీశైలం ప్రాజె క్టుకు నీటిని వదిలారు. ప్రస్తుతం జూరాల నుండి 3లక్షల 50వేల క్యూసెక్కుల నీరు శ్రీశైలం ప్రాజెక్టుకు వస్తుంది. అలాగే తుంగభద్ర ప్రాజెక్టు ద్వారా వేల క్యూసెక్కుల వరదనీరు శ్రీశైలం ప్రాజెక్టుకు చేరు తుందని మీడియా ద్వారా తెలుస్తోంది. ఇంకా వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందని ఆదివారం కనీసం 4 లక్షల 32వేల క్యూసెక్కులకు పైగా శ్రీశైలం ప్రాజెక్టుకు నీరు చేరుతుందని భావిస్తున్నారు. ఇలారెండు, మూడు రోజులు నీరు వస్తే శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉంది. రాయలసీమ ప్రాజెక్టులకు నీరు రావాలంటే శ్రీశైలం ప్రాజెక్టు నందు 854 అడుగుల నీటి మట్టం చేరితే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీరు విడుదల చేసుకునే అవకాశం ఉంది. అందువల్ల ప్రస్తుతం 873అడుగులకు పైగా నీరు ఉన్నందున పోతిరెడ్డిపాడు ద్వారా నీరు విడుదలైంది . అన్ని సక్రమంగా జరిగి శ్రీశైలం ప్రాజెక్టు నుండి కర్నూలు, నంద్యాల ప్రాంతాల్లో వర్షాలు కురిస్తే కుందూనదిలో కూడా నీరు చేరే అవకాశం ఉంది. దీంతో ఆగస్టు నెల మొదటి వారంలో రాజోలి నుండి కేసే కాలువకు నీరు విడుదల చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో కేసీ రైతులు వరి సాగు చేసుకునే అవకాశం ఉంటుం దని భావిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా కేసీ కాలువకు, తెలుగు గంగ కు నీరు సక్రమంగా రాకపోవడంతో రైతులు ఆర్థికంగా దెబ్బతిన్నారు. ఈ సారి శ్రీశైలం ప్రాజెక్టు ఆశాజనకంగా వరద నీరు రావడంతో ఆ నీటి ద్వారా కేసీ కాలువలకు, తెలుగు గంగ డ్యాంకు నీరు వస్తుందని పంటలు సాగు చేసుకోవచ్చని బావిస్తున్నారు. రైతుల ఆశలు నెరవేరే రోజు దగ్గరలో ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## స్ఫూర్తిప్రదాతల పేర్లతో ప్రభుత్వ పథకాల అమలు హర్షణీయం

చేయడం మంచి పరిణామమన్నారు. విద్యా కానుకలో భాగంగా విద్యార్థులకు ఇచ్చే పుస్తకాలు, యూనిఫాం, స్కూల్ బ్యాగ్, బూట్లు లాంటివి ఇస్తున్నారని.. అయితే, డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో ఈ పథకాన్ని అమలు చేయడం సముచితమని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి, ఆంధ్రా విశ్వవిద్యాలయానికి ఉప కులపతిగా, భారత తొలి ఉపరాష్ట్రపతిగా, 2వ రాష్ట్రపతిగా సమర్థంగా బాధ్యతలు నిర్వర్తించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం రేపటి పౌరులకు మార్గ నిర్దేశనం చేస్తుందని ఆయన ఆకాంక్షించారు. మధ్యాహ్న భోజన పథకానికి సైతం గత ముఖ్యమంత్రి తన పేరే పెట్టుకున్నారని విమర్శించారు. ఇందుకు భిన్నంగా ఈ పథకానికి 'అపర అన్నపూర్ణ' డొక్కా సీతమ్మ పేరును పెట్టడాన్ని మనమందరం స్వాగతించాలని ఆయన సూచించారు. ఏ వేళలో అయినా కడుపు నిండా అన్నంపెట్టి ఆకలి తీర్చిన దానశీలి డొక్కా సీతమ్మ.. వారి దయాగుణం, సేవాభావం విద్యార్థులకు తెలియచేయడం ద్వారా ఆ సద్గుణాలు అలవడుతాయన్నారు. అదేవిధంగా విద్యార్థులకు డా.అబ్దుల్ కలాం పేరుతో ప్రతిభా పురస్కారాలు అందజేయడం ద్వారా యువతలో నూతనోత్తేజాన్ని కలిగించిన వారమవుతామన్నారు. పేద కుటుంబంలో పుట్టిన కలాం గారు ఎన్నో ఆటుపోట్ల నడుమ విద్యాభ్యాసం సాగించి శాస్త్రవేత్తగా ఎన్నో విజయాలు అందుకున్నారని గుర్తు చేశారు. తదనంతరం రాష్ట్రపతిగా ఆదర్శవంతంగా బాధ్యతలు నిర్వర్తించారని.. కలాం జీవన ప్రస్థానం నవతరంలో స్ఫూర్తిని కలిగిస్తుందని చెప్పారు. మహనీయుల పేర్లతో పథకాలు అమలు చేయడం ద్వారా వారి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకొంటారన్నారు. ఆ మహనీయుల దివ్యాశీసులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి ఎల్లవేళలా ఉంటాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.



## స్నేహానికన్న మిన్న లోకాన లేదురా

రామకుప్పంలో 92వ దశకంలో చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమావేశం

రామకుప్పం జూలై 28 చిత్తూరు జిల్లా

తమ 31 సంవత్సరాల స్నేహాన్ని మళ్లీ గుర్తు చేసుకొని ఒకచోట కలిసిన మిత్రబృందం ఈ రకంగానే పాడుకున్నారు. 1992- 1993 కుప్పం నియోజకవర్గం రామకుప్పంలో చదువుకున్న పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం స్థానిక డిఎంఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఓ సినీ కవి చెప్పినట్లు స్నేహం ఎంతో మధురమైంది. చిన్నప్పుడు తాము కలిసి చదువుకున్న పాఠశాల గురువులను, విద్యార్థులను ఒకసారి స్మరించుకుని వారందరినీ ఒకచోట సమావేశపరిచి సన్మానించుకోవాలన్న తృష్ణతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు 92 దశకంలో చదువుకున్న విద్యార్థులు తెలిపారు. వారు 1992 –93 విద్యా సంవత్సరంలో రామకుప్పం ఉన్నత పాఠశాలలో తాము చదువుకున్న మిత్రులతో కలిసి పాత జ్ఞాపకాలను నెమరు







వేసుకున్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో తమకు విద్యాబుద్ధులు నేర్పి గొప్ప వాళ్లను చేసిన గురువులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రామకుప్పం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఏ.ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ తాను కూడా 1992 –93 కాలంలో రామకుప్పం పాఠశాలలోనే చదువుకున్నానని ఆనాటి మిత్రులను ఈ సందర్భంగా 31 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం తనను ఉద్విగ్నతకు గురిచేసిందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తాము రామకుప్పంలో చదువుకొని,విదేశాలలో ఉద్యోగరీత్యాస్థిరపడి అక్కడే నివసిస్తున్నట్లు తెలిపారు. రకరకాల వ్యాపకాలతో బిజీగా ఉన్నా ఈ కార్యక్రమం అనగానే 31 సంవత్సరాల తర్వాత తమ మిత్రులను కలుసుకుంటున్నామన్న ఆనందంతో అన్ని పనులను వదిలేసి విదేశాల నుంచి వచ్చినట్లు అమెరికా నగరం టెక్సాస్ లో నివసిస్తున్న డాక్టర్ రుద్రమూర్తి తెలిపారు. ఆనాటి మిత్రులందరూ ఒకే చోట కలవడంతో వారందరూ ఆనందం తో తమ భావోద్వేగాలను పంచుకుని ఆత్మీయ ఆలింగనాలతో పరవశించిపోయారు. తమకు పాఠాలను బోధించిన గురువు చంద్రశేఖర్ రెడ్డిని వారు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నప్పుడు పాఠాలు చెప్పేటప్పుడు విద్యార్థులను కొట్టి, తిట్టి, మంచిబుద్ధులు నేర్పించాలని ప్రతి గురువు ప్రయత్నిస్తాడని వారు ఎదిగిన తర్వాత మంచి స్థాయిలో ఉన్నారనే విషయం తెలిస్తే ఆ గురువుకు ఆత్మసంతృప్తి కలుగుతుందని అన్నారు. కాకపోతే 31 సంవత్సరాల తర్వాత తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువును గుర్తుంచుకొని సన్మానించడం అనేది తనను భావోద్వేగానికి గురిచేసిందని ఇలాంటి రోజును తాను మర్చిపోనని చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. అనంతరం స్నేహితులందరూ కలిసి పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాకుండా తమతో లేని మిత్రులు, ఉపాధ్యాయుల కోసం రెండు నిమిషాలు మౌనం పాటించి అంజలి ఘటించారు. కాగా ఈ సందర్భంగా 1992–93 విద్యా సంవత్సరంలో రామకుప్పం జడ్పీ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థులు అందరూ పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమం చివరలో జాతీయగీత ఆలాపనతో కార్యక్రమాన్ని ముగించారు.

http://www.suryavastavam.in
సూర్య వాస్తవం



## సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

శ్రీ సత్యసాయి జిల్లా (సూర్య వాస్తవం):
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగస్టు 1న శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర ప్రాంత పర్యటనకు రానున్న నేపథ్యంలో పుట్టపర్తిలో ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.కలెక్టర్ టీఎస్ చేతన్ అధ్యక్షుతన నిర్వహించిన సమావేశానికి మంత్రి సవితమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎస్పీ వి.రత్న పాల్గొన్నారు.కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా, డివిజనల్ స్థాయి అధికారులు, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. చిన్న లోపం కూడా తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు.

## గుత్తిలో ఉచిత అంబులెన్స్ సర్వీస్ ను ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

అనంతపురం వైద్యం (సూర్యవాస్తవం)
గుత్తి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు తన సొంత నిధులతో ఉచిత అంబులెన్స్ %ల%ఫ్రీజర్ బాక్స్ సర్వీస్ ను పట్టణంలోని స్థానిక విరుపాక్ష రెడ్డి కాన్వెన్షన్ హాల్ నందు ఆదివారం ఉచిత అంబులెన్స్ %ల% ఫ్రీజర్ బాక్స్ సర్వీస్ ను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రారంభించారు..అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కిడ్నీ వ్యాధి



గ్రస్తులకు డయాలసిస్ చేయించుకొనుటకు అనంతపురం లేదా కర్నూలుకు వెళ్లాల్సి వస్తోంది.. కావున డయాలసిస్ మరియు రక్త నిధి ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్ డి ఏ కూటమిలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు...ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాసరెడ్డి,లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ ఏం జే ఎఫ్ డాక్టర్ విరుపాక్ష రెడ్డి, డిస్టిక్ వైస్ గవర్నర్ త్రివన్ చిక్ జాకి,రాష్ట్ర కళ్ళు గీత కార్మికుల కన్వీనర్ హరి కృష్ణ గౌడ్, గుత్తి లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ రాఘవేంద్ర స్వామి,ట్రెజరర్ శివకుమార్, ఇంజనీర్ జిలాన్, తదితరులు పాల్గొన్నారు.

## రమణ కొట్టాల లో ఘనంగా పీర్ల పండుగ

అనంతపురం (సూర్య వాస్తవం):
కురుకుంట పంచాయతీలోని రమణ కొట్టాలలో మొహర్రం వేడుకలు ఏపీ ఎమ్మార్పీఎస్ రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా



రమణ మాట్లాడుతూ.. మొహారం పండుగ కుల మతాలు కు అతీతంగా చేసుకువడం చాలా సంతోషం కరం అని తెలిపారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓబులేసు, మల్లికార్జున, కుంటన్న, సోము, నాగరాజు, హరి, చిట్టి, కొల్లప్ప, ఈరన్న ,రషీద్ ,నరసింహులు, నాగలక్ష్మి,రమణ కొట్టాల కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సొంతూరులో సరదాగా ఎమ్మెల్యే దగ్గుపాటి

**స్నేహితులతో ముచ్చట్లు.. పెద్దలతో ఆశీర్వాదాలు**
**ప్రతి ఇంటా ఆప్యాయంగా పలకరింపులు**
**సందడిగా గడిపిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

అనంతపురం (సూర్య వాస్తవం):
నిత్యం రాజకీయాలు, వ్యాపారాలతో బిజీ బిజీగా ఉండే అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదివారం తన స్వగ్రామం రాప్తాడు మండలం బండమీదపల్లిలో ఎంతో సరదాగా గడిపారు. స్నేహితులతో ముచ్చట్లు, పెద్దలతో ఆశీర్వాదాలు, ప్రతి ఇంటా ఆప్యాయ పలకరింపుల





మధ్య దగ్గుపాటి ప్రసాద్ కుటుంబ సభ్యులు గడిపారు. తన తోటి స్నేహితులు, శ్రేయోభిలాషులు ఎంతో ఆప్యాయంగా పలుకరించారు. గ్రామంలో ఉన్న తన వ్యవసాయ క్షేత్రాన్ని కుటుంబ సభ్యులతో కలిసి పరిశీలించారు. అనంతరం పలువురి ఇంటికి వెళ్లి కుశల సమాచారాలు తెలుసుకున్నారు. కొందరితో ఆశీర్వాదాలు తీసుకున్నారు. మరోవైపు ఇటీవల మరణించిన గ్రామవాసి బోయ సూరి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. ఒకప్పుడు ఎంపీపీగా ఉన్న దగ్గుపాటి ఇప్పుడు ఎమ్మెల్యే స్థాయికి వెళ్లడంపై గ్రామస్థులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. మంచి మనసు ఉన్న దగ్గుపాటికి మొదటి నుంచి అంతా మంచే జరుగుతోందని పలువురు చర్చించుకున్నారు. ఇటు దగ్గుపాటి కూడా అందర్నీ అన్న, మామ, అల్లుడు, బాబాయ్ అంటూ పలుకరిస్తూ.. ఊరంతా తిరిగారు. గ్రామంలో కొన్ని సమస్యలు దగ్గుపాటి దృష్టికి తీసుకొచ్చారు. వాటిని పరిష్కరించేందుకు తన వంతుగా ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## పదివేల మొక్కల పంపిణీ లో మత సామరస్యాన్ని చాటిన హిందూ, ముస్లిం క్రైస్తవ, సిక్కు సంఘాలు హిందూపురంలో గో గ్రీన్

హిందూపురం శాసనసభ్యులు

హిందూపురం, శ్రీ సత్య సాయి జిల్లా
బాలకృష్ణ 65వ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా 65 వేల మొక్కల పంపిణీ...కార్యక్రమం ఘనంగా జరిగింది సత్య సాయి జిల్లా



హిందూపురం. పట్టణంలో ని పెనుగొండ రోడ్ లో నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చర్ అండ్ నేచర్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ తరుపున వివిధ రకాల పదివేల మొక్కలు పంపిణీ చేశారు. ఈ విశిష్టమైన కార్యాన్ని ప్రముఖ పర్యావరణవేత్త భాస్కర్ నాయుడు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ కార్యక్రమాన్ని ఆద్యంతం అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ సంస్థ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫరూక్ ఖాన్ అధ్యక్షతన నిర్వహించారు భూమి మీద సమస్త జీవరాసులకు , అన్ని మతాల ప్రజలకు ఆహారం ఆక్సిజన్ నీరు ఆరోగ్యం నీడ తదితరాలనందించి కాపాడే తల్లివంటి ప్రకృతిని ప్రతిఒక్కరూ కాపాడుకోవాలని, వాటిని పెంచుకొని, రుణంతీర్చుకోవాలని వక్తలు తెలియజేశారు ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ ప్రవక్త మొహమ్మద్ సొల్లాల్లాహు అలైహి వసొల్లం తన సందేశం లో ప్రళయం ముంచుకొస్తున్నా . సరే కొద్దిగా సమయముంటే ఓ మొక్కను నాటండి అన్నారు యుద్ధ సమయాల్లో చెట్లపై దాడిని



నిషేదించారు అని అన్నారు ఈ కార్యక్రమానికి పట్టణంలోని అన్ని సామాజిక సేవా సంస్థలు వివిధరాజకీయపార్టీల నాయకులు,పారిశ్రామిక వేత్తలు వివిధ శాఖల అధికారులు,తో పాటు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త అశ్వర్త నారాయణ నారాయణ స్వామీజీ. పర్యావరణవేత్త డాక్టర్ శంకర్ నారాయణ....మండల విద్యాధికారి గంగప్ప మౌలానా ఉస్మాన్ ఘనీ మౌలానా ఇస్మాయిల్ క్రైస్తవ సంఘనాయకులు నాగేందర్. సిక్కు సంఘం తరపున పల్వీందర్ సింగ్ కాంగ్రెస్ అధ్యక్షులు జమీల్ తెలుగుదేశం అధ్యక్షులు డీఈ. రమేష్ జనసేన నాయకులు నిమ్మకాయల రాములు ఇన్నర్ వీల్ క్లబ్ సంస్థ అధ్యక్షురాలు విద్య. డాక్టర్ శ్రీవాణి. భువనేశ్వరి. మాస్టర్ ఫైరోజ్ చరణ్. ఉసామా ఖాన్. తదితరులు పాల్గొని మొక్కలను పంపిణీ చేశారు .

## రైతులకు విద్యుత్ సమస్యలు రానివ్వద్దు

పెండింగ్ లో ఉన్న ట్రాన్స్ ఫార్మర్లు వెంటనే మంజూరు చేయండి
విద్యుత్ శాఖ ఎస్.ఈకి ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన
పాపంపేటలో రోడ్డు సమస్య పరిష్కరించాలని వినతి
ఆదివారం పరిటాల సునీతను కలిసిన అధికారులు, అనధికారులు

అనంతపురం (సూర్య వాస్తవం):
పంటలు సాగు చేస్తున్న రైతులకు విద్యుత్ సమస్యలు ఎక్కడా రానివ్వద్దని విద్యుత్ శాఖ ఎస్ఈకి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్



కుమార్ ఆదివారం పరిటాల సునీతతో క్యాంపు కార్యాలయంలో మరద్యాపూర్వకంగా భేటి అయ్యారు. ఎమ్మెల్యే ఎస్ఈకి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ సమస్యల గురించి చర్చించారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలో చాలా చోట్ల ట్రాన్స్ ఫార్మర్ల సమస్య ఉందని.. వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. అలాగే వ్యవసాయానికి అందే విద్యుత్ లో ఎలాంటి అవాంతరాలు కలగకూడదన్నారు. మరోవైపు కొన్ని కాలనీల్లో వీధి దీపాల సమస్య ఉందని.. కింది స్థాయి సిబ్బందికి ఆదేశాలిచ్చి వాటిని పరిష్కరించాలన్నారు. విద్యుత్ శాఖ ఎస్.ఈ కూడా వీటిన్నింటిపై రిపోర్టు తెప్పించుకుని.. సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మరోవైపు ఆదివారం చాలా మంది అధికారులు, అనధికారులు, ప్రజలు సునీతను కలిశారు. ఇందులో పాపంపేటకి చెందిన స్థానికులు రోడ్డు సమస్యను ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. అనంతపురం రూరల్ పరిధిలోని కళ్యాణదుర్గం రోడ్డు నుంచి బళ్లారి రోడ్డు వరకు ఉన్న లింక్ రోడ్డు గురించి వివరించారు. ఇది



అహుడాలో 60 అడుగుల రోడ్డు అని ఎవరో తెలియని కొందరు ప్రతిపాదించారని.. మా ప్రాంతంలో నివసించేదంతా నిరుపేదలే, పెద్దగా ట్రాఫిక్ కూడా ఏమీ లేదన్నారు. గతంలో మాస్టర్ ప్లాన్ ప్రకారం అది కేవలం 12అడుగుల బండి జాడ రోడ్డు అని.. అభివృద్ధి దశలో 30 అడుగులుగా మారిందన్నారు. మాకు ప్రస్తుతం ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. ఇప్పుడు రోడ్డు విస్తరణ చేస్తే.. పాఠశాల భవనంతోపాటు చాలా ఇళ్లు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. కావున ఇప్పుడున్న రోడ్డే మాకు చాలని.. అహుడా చేయబోయే 60 అడుగుల రోడ్డు వెడల్పు మాకు ఎటువంటి అవసరము లేదన్నారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై పరిటాల సునీత సానుకూలంగా స్పందించారు.

## ఘనంగా వసుంధర దేవి జన్మ దినోత్సవ వేడుకలు

హిందూపురం టౌన్ జులై 28. (సూర్య వాస్తవం).
రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి ఆర్ఎంఎస్ షఫీఉల్లా ఆధ్వర్యంలో ఆదివారం హిందూపురం పట్టణంలోని నాలుగు సింహాల ఎన్టీఆర్ విగ్రహం సర్కిల్ వద్ద ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర



దేవి,ఆయన రెండో కుమార్తె తేజస్విని జన్మ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా టిడిపి నాయకులు,కార్యకర్తలు, మహిళల సమక్షంలో కేక్ కట్ చేసి వసుంధర దేవి,తేజస్వినిలకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పంచారు, అనంతరంఆర్ఎంఎస్ షఫీఉల్లా సౌజన్యంతో దాదాపు 2000 మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు,
ఎంతో ఆనందోత్సవాల నడుమ నిర్వహించిన నందమూరి వసుంధర దేవి,తేజస్వినిల జన్మదిన వేడుకలకు పలువురు విచ్చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ భోజనాలు చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు,నాలుగు సింహాల ఎన్టీఆర్ విగ్రహం సర్కిల్లో ఏర్పాటుచేసిన నందమూరి వసుంధర దేవి, తేజస్విని జన్మదిన వేడుకలు, అన్నదాన కార్యక్రమం పలువురిని ఆకట్టుకున్నాయి,ఈ సందర్భంగా ఆర్ఎంఎస్ షఫీ ఉల్లా మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుండి హిందూపూర్ నియోజకవర్గంఅ పార్టీకి కంచుకోటగా మారిందని ప్రధానంగా నందమూరి కుటుంబానికి అనినాభావ సంబంధాలు ఏర్పడ్డాయి అన్నారు, నాటి స్వర్గీయ ఎన్టీ రామారావు, స్వర్గీయ హరికృష్ణ నుండి నేటి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వరకు హిందూపురం ప్రాంతం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు,ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల ఆశయానికి




అనుగుణంగా హిందూపూర్ నియోజకవర్గంలో ఓ ప్రక్క ప్రజాభివృద్ధి మరో ప్రక్క ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు,నందమూరి వంశానికి చెందిన వసుంధర దేవి, తేజస్వినిల జన్మదిన వేడుకలు జరుపుకోవడంచాలా ఆనందంగా ఉందన్నారు,ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురం ప్రాంత ప్రజల పట్ల ప్రత్యేకశ్రద్ధ కనపరిచి ఉచిత ఆరోగ్య వైద్య సేవలు, అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి ప్రజలకు అండగా నిలబడ్డారు అన్నారు,సీఎం నారా చంద్రబాబునాయుడు ఆశయానికి అనుగుణంగా,ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్ఫూర్తితో తమ వంతు వివిధ రకాల సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహిస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ డిఈరమేష్. మున్సిపల్ మాజీ చైర్మన్ జేవి అనిల్ కుమార్, కౌన్సిలర్ నాగేంద్రమ్మ,టిడిపి నాయకులు అమర్నాథ్, నజీర్,అహమ్మద్, రహమత్, షేక్షావలి అబుబకర్ సెల్ పాయింట్ నూరుల్లా ముబారక్ మల్లెపూలు నూరుల్లా, టిడిపి మైనారిటీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## మురిసిన పేగు బంధం

-గంటల వ్యవధిలోనే పసికందు అదృశ్యం ఘటన ఛేదింపు
- పసికందును తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులు
- అనంతపురం డీఎస్పీ ,సిఐల కృషికి అభినందనల వెల్లువ
-అభినందించిన జిల్లా ఎస్పీ

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):
అనంతపురం సర్వజన ఆసుపత్రిలో శిశువును అపహరించిన కేసును పోలీసులు గంటల వ్యవధిలోనే ఛేదించారు. పాపను ఎత్తుకెళ్లిన మహిళను డీఎస్పీ టీ. వి.వి ప్రతాప్, రెండవ పట్టణ సీఐ క్రాంతి కుమార్ , సీఐ ప్రతాపరెడ్డి లు అదుపులోకి తీసుకున్నారు. దీంతో అపహరణకు గురైన పసికందు తల్లిదండ్రుల చెంతకు చేర్చడంతో కథ సుఖాంతమైంది.....అసలు వివరాల్లోకి వెళితే.... సత్యసాయి జిల్లా పెనుగొండ మండలం నాగులూరుకు చెందిన గర్భిణి అమృతకు నొప్పులు రావడంతో





కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్పించారు. ఈ నెల 22న పడ్డంటి పాపకు ఆమె జన్మినిచ్చారు. అయితే రాత్రి సమయంలో ఆస్పత్రిలో ఉన్న పసిపాపను గుర్తు తెలియని మహిళ కిడ్నాప్ చేశారు. దీంతో పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు పోలీసులు గాలించారు. స్థానిక సీసీ పుటేజ్ ఆధారంగా చిన్నారిని నారాయణపురం కు చెందిన ఆమని అనే మహిళ అని గుర్తించారు. ఆమె నుండి పసికందును తీసుకొని తల్లిదండ్రులకు డిఎస్పి నేతృత్వంలో అప్పగించారు. పసిగందు అదృష్టం ఘటనను కేవలం 3 గంటల్లో చేదించా తల్లిదండ్రుల బేధం తీర్చిన అనంతపురం బి.ఎస్.పి ప్రతాప్ టు టౌన్ మరియు నాలుగవ పట్టణ సిఐలు క్రాంతికుమార్ ప్రతాపరెడ్డి లను జిల్లా ఎస్పీ అభినందించారు.అయితే అనేక కోణాల్లో పోలీసులు అనుమానిస్తున్నారు. పూర్తి విచారణ తర్వాత వివరాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపారు

## తెదేపా సీనియర్ నేత గంధమనేని రమేష్ కన్నుమూత

చిత్తూరు జులై 28 సూర్య వాస్తవం
ఉమ్మడి చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నేత గంధమనేని రమేష్ చంద్రప్రసాద్ (77)కన్నుమూశారు. ఆయన స్వగ్రామమైన పిచ్చాటూరు



మండలం, ఓరూరు పేటలోని తన నివాసంలో శనివారం రాత్రి 7 గంటల సమయంలో మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా గంధం నేని రమేష్ కు గత మార్చిలో గుండెపోటు వచ్చింది. అయినా ఆయన కోలుకున్నారు. అయితే అనారోగ్యంతో ఇంటి పట్టున విశ్రాంతి తీసుకుంటున్న ఆయనకు శనివారం రాత్రి మళ్లీ గుండె పోటు రావడంతో మరణించినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా ఆయనకు భార్య, కుమారుడు,కుమార్తె ఉన్నారు. పిచ్చాటూరు మండలం పాత శివగిరి గ్రామానికి చెందిన వారి కుటుంబం తరాలుగా రాజకీయాల్లో కొనసాగుతోంది. రమేష్ చంద్రప్రసాద్ తండ్రి సుబ్బానాయుడు, తమ్ముడు శరత్ చంద్ర ప్రసాద్ గతంలో సర్పంచులుగా పని చేసారు. రమేష్ చంద్రప్రసాద్ చిన్నాన్న సిపిఐ నాయకుడు, శివయ్య గతంలో పుత్తూరు ఎమ్మెల్యేగా పనిచేశారు. కాగా రమేష్ చంద్రప్రసాద్ టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. తన స్వగ్రామం నింద్ర మండలంలో ఉన్నప్పటికీ పిచ్చాటూరు రాజకీయాలలో 80వ దశకంలో స్థానిక అరుణ అతిథి గృహం కేంద్రంగా తన రాజకీయ ప్రాబల్యాన్ని చాటారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావుకు ప్రియ శిష్యుడుగా పేరుగాంచిన రమేష్ ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆప్తుడిగా ఉంటూ చిత్తూరు జిల్లా రాజకీయాల్లో రాణించారు. 1990– 2000వ సంవత్సర కాలంలో గంధమనేని రమేష్ చంద్రప్రసాద్ తెలుగుదేశం పార్టీ కోసం క్రియాశీలకంగా పని చేశారు. ఆ పార్టీ అధినేత చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలో రెండు పర్యాయాలు జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. చిత్తూరు ఉమ్మడి జిల్లాలో వివాదరహితుడుగా పేరు తెచ్చుకున్న రమేష్ జిల్లా వ్యాప్తంగా విస్తృత పరిచయాలు పెంచుకున్నారు. ఆయన నేతలకు కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉంటారని అందరికీ తలలో నాలుకలా వ్యవహరిస్తారని ఆ పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. గతంలో రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ అధ్యక్షులుగా రేణిగుంట మండలంలోని గాజుల మండ్యం లో ఉన్న ఎస్వీ షుగర్ ఫ్యాక్టరీ అధ్యక్షుడిగా ఆయన పనిచేశారు. ఆయన తమ్ముడు హరిశ్చంద్ర ప్రసాద్ చిత్తూరు డిసిసిబి చైర్మన్గా పనిచేశారు. అయితే గంధమనేని రమేష్ చంద్రప్రసాద్ అంత్యక్రియలు ప్రస్తుతం వీరి కుటుంబం స్థిరపడిన ఒరూరుపేటలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించారు. అయితే నిత్యం ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండే తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత రమేష్ చంద్రప్రసాద్ మృతి బాధాకరమని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన వారి కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని వ్యక్తపరుస్తూ సానుభూతిని ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ ఒక సీనియర్ నేతను ఒక కుటుంబ సభ్యుడిని కోల్పోయిందని ప్రస్తుత నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అన్నారు. చిత్తూరు జిల్లా మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి అజరామరమైన సేవలు అందించిన గంధమనేని రమేష్ చంద్రప్రసాద్ మృతి తనను కలిసివేసిందని తెలిపారు. ఆయన ఆత్మ శాంతించాలని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని గోని వారి శ్రీనివాసులు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గంధం నేని రమేష్ చంద్ర ప్రసాద్ కు జిల్లా వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో భావోద్వేగాల అదుపుపై ఆధ్యాత్మిక సదస్సు

రాయచోటి సూర్య వాస్తవం
అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో, కడప నగరానికి చెందిన చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో ట్రాన్స్ఫార్మ్ ఇండియన్ టు ట్రాన్స్ఫార్మ్ ఇండియా అంశంపై మూడు రోజుల ఆధ్యాత్మిక అవగాహన సదస్సును నిర్వహించారు. మూడవ రోజు ఆదివారం నాడు చిన్మయ మిషన్ ప్రెసిడెంట్ శ్రీ తురియానంద సరస్వతి మానసిక ప్రశాంతత మరియు భావోద్వేగాల అదుపుపై విద్యార్థినీ విద్యార్థులకు సూక్ష్మ రీతిలో వివరించారు.
ప్రతి విద్యార్థి కోపం, బాధ ,ఆనందం, ప్రేమ ,జాలి దయ వంటి భావోద్వేగాలకు లోనవుతారని, కానీ వీటిని పరిసరాలకు, సమయ సందర్భాలకు అనుగుణంగా మలుచుకుని మంచి నడవడికతో అడుగులు వేయాలని సూచించారు. ప్రతి మనిషి ఎదుగుదలకు కోపం శత్రువు అని దీనిని జయించడానికి వివిధ మార్గాలను సూచిస్తూ కోపం రాగానే అవును నేను అనవసరంగా కోప్పడుతున్నాను ఇది నాకు మంచిది కాదు అని అంగీకరించడం, ఆగ్రహం తెప్పించిన విషయము నుండి



దృష్టిని మళ్లించడం, కళ్లను మూసుకొని దీర్ఘ శ్వాస చేయడం, జీవితంలో మీరేం చేస్తున్నారో మనోదృశ్య చిత్రణ చేసుకోవడం, తీరిక తీసుకొని బొమ్మలు వేయడం ఆడటం సంగీతం వినడం వంటి సృజనాత్మక పనులు చేయడం మంచి ఆహారం తీసుకుని వ్యాయామం చేయడం ద్వారా మానసిక శారీరక ఆరోగ్యం చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్మయ మిషన్ సభ్యులు, రాయచోటి పట్టణ సిఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, షిరిడి సాయి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు మరియు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముందు హాజరైన విద్యార్థులందరికీ శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల యజమాన్యం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

సూర్య వాస్తవం
Truth of News
http://www.suryavastavam.in



## ప్రపంచ కాలేయ వ్యాధిపై ర్యాలీ

### మండల ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య

మైదుకూరు సూర్య వాస్తవం

ప్రపంచపచ్చకామెర్ల దినోత్సవ సందర్భంగా పురస్కరించుకొని మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు మండలం, నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల ఆదేశాల అనుసరించి ఆరోగ్య విస్తరణ అధికారి రాఘవయ్య చాపాడు గ్రామ పరిధిలోవైద్య సిబ్బందితో, ప్రజలతో ర్యాలీలో సమావేశాలు జరపడమైనది, ఈ కార్యక్రమంలో యం. రాఘవయ్య




మాట్లాడుతూ హెపటైటిస్ బి,హెచ్ఐవి,ఎయిడ్స్ కన్నా ప్రమాదమని, హెపటైట్స్ బి వ్యాధి ఒకరి నుంచి ఒకరికి రక్తమార్పిడి వలన రక్తము కలుషితం వలన, వచ్చునని ప్రజలకు తెలియజేశారు.దీనికి నివారణ ఒకటే మార్గం, హెపటైటిస్ బి వ్యాక్సిన్ చిన్నపిల్లల్లో పుట్టినరోజు 24 గంటలు లోపల వేయాలని, అదేవిధంగా ఐదు సంవత్సరాల లోపల పిల్లలకు రొటీన్ వ్యాక్సినేషన్ లో భాగంలో వేయవలెనని పేర్కొన్నారు.ఈ పచ్చ కామెర్ల వ్యాధి ప్రజల్లో అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంత అయిన ఉందని ఆరోగ్య సిబ్బందికి ఆశా కార్యకర్తలకు, ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ బాబురెడ్డి, యంఎల్ హెచ్ పి రమేష్,ఏఎన్ఎం, స్రవంతి, ఆశా కార్యకర్త పెర్సీ మరియు ప్రజలు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి ప్రజలను చల్లంగా చూడమ్మా, ఎమ్మెల్యే అరవ శ్రీధర్

రైల్వే కోడూరు సూర్య వాస్తవం,

రాఘవరాజుపురంలో చల్లంగా చూడమ్మా గంగమ్మ తల్లి అంటూ రైల్వే కోడూరు శాసన సభ్యులు అరవ శ్రీధర్, టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డిలు అన్నారు. ఆదివారం రైల్వే కోడూరు మండలంలోని



రాఘవ రాజుపురం గ్రామస్తులు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గంగమ్మ జాతర కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ చల్లంగా చూడమ్మా అని రైల్వే కోడూరు నియోజకవర్గం ప్రజలను చూడాలని గంగమ్మకు మొక్కులు చెల్లించినట్లు వారు తెలియజేశారు. ముఖ్యంగా తన గెలుపుకు సహరించిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేస్తున్నామని, అదే కోవలో రైల్వేకోడూరు నియోజకవర్గ అభివృద్ధి కూడా అలాగేనే చేపడతామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను ప్రస్తుత ప్రభుత్వం చేయమని చెప్పిందే చేస్తామని ప్రజలకు భరోసా ఇస్తున్నామని అన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తామని వారు అన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన విందులో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఓబుల్ రెడ్డి ,విక్టరీ నరసింహారెడ్డి, విక్టరీ రామకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, గురు బ్రహ్మ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సాలవ రమణ రాజు, రజనీకాంత్ రెడ్డి, పోలసాని కిరణ్ కుమార్, వెంకటేష్ యాదవ్, అరవ నాని కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మెగా వైద్య శిబిరం

### రెండవ రోజు 375 మందికి చికిత్సలు

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): స్థానిక స్థానిక రామేశ్వరం రోడ్డు లోని శ్రీ చౌడేశ్వరి దేవి తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపంలో డాక్టర్ సాదిక్ బాష పర్యవేక్షణలో శ్రీ చౌడేశ్వరి దేవి తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపం మరియు వరల్డ్ హెల్త్ డెవలప్మెంట్ అండ్ హ్యూమన్ రైట్స్ ఫోరమ్ కర్నాటక వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత రెండు రోజుల మెగా వైద్య శిబిరం ఆదివారంతో ముగిసింది. ప్రజల నుండి ఈ మెగా హెల్త్ క్యాంప్ కు విశేష స్పందన లభించింది. హీలర్స్ సాదిక్ భాషతో పాటు నసీరుద్దీన్, అప్స, ముసద్దిక్ పాషా, సుబాన్, సుబ్రమణ్యం ఆచారి, కరిమూన్, తదితరులు రెండవ రోజు 375 మందికి మొత్తం రెండు రోజుల పాటు దాదాపు 800 మందికి పైగా చికిత్స చేశామని వైద్య బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య బృందానికి, కళ్యాణ మండపం అధ్యక్షుడు బండారు రఘురామయ్యకు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ, మన ప్రజా సేవా సమితి అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్, స్నేహా సేవా సమితి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు జింకా సుబ్రమణ్యం, గజ్జల వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి గారూ!..

### అన్నదాత సుఖీభవ పథకం అమలు ఎప్పుడు?
### జీవో 22 ను వెంటనే రద్దు చేయాలి..
### శ్రీకాకుళం జిల్లాలో పంపు సెట్లకు బిగించిన మీటర్లను వెంటనే తొలగించాలి
### కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి డిమాండ్

వేంపల్లి.సూర్య వాస్తవం..

అన్నదాత సుఖీభవ పథకాన్ని ఎప్పటినుంచి అమలు చేస్తారని కాంగ్రెస్ నేత,రాజ్య సభ మాజీ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.

ఆదివారం వేంపల్లి లో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చేందుకు అన్నదాత సుఖీభవ పథకం ఒక ప్రధాన కారణం అన్నారు. వైకాపా ప్రభుత్వం రైతు భరోసా పథకం క్రింద ప్రతి ఏటా ప్రతి రైతు కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూపాయలు 6000 లతో కలుపుకొని 3 విడతలుగా రూపాయలు 13,500 లు ఇచ్చేది. టిడిపి కూటమి అన్నదాత సుఖీభవ అని పేరు మార్చి ఏడాదికి రు 20,000 ఆర్థిక సాయం చేస్తామని చెప్పారని ఎన్నిక సమయంలో చేసిన వాగ్దానాన్ని నమ్మి రైతులు ఓట్లు వేశారు నీ టిడిపి కూటమి అధికారంలోకి రావడానికి అది ఒక కారణమన్నారు . అధికారంలోకి వచ్చి 45 రోజులయినా అతీగతీ లేదు అని ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయి.సగం సీజన్ అయిపోయింది.ఏరువాక పూర్ణిమ అయిపోయింది.వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.కొన్ని ప్రాంతాలలో అధిక వానలకు,వరదలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు.ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తూవున్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అన్నదాత సుఖీభవ పథకాన్ని రైతులకు,కౌలు రైతులకు అమలు చేసి మాట నిలబెట్టుకొని రైతులను ఆదుకోవాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వం 2020 సెప్టెంబర్ 1 న జీవో 22 జారీ చేసింది.ఈ జీవో ప్రకారం వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగిస్తారు.శ్రీకాకుళం జిల్లాలో జగన్ ప్రభుత్వం మీటర్లు బిగించింది.మిగతా జిల్లాల్లో బిగించేలోపల జగన్ ప్రభుత్వం దిగిపోయింది. ఈ జీవో ను



కాంగ్రెస్,వామపక్షాలు,టిడిపి వ్యతిరేకించాయనీ. జీవో 22 ను వెంటనే రద్దు చేయాలని,శ్రీకాకుళం జిల్లాలో బిగించిన మీటర్లు తొలగించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

## జిల్లాలో తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి

### రాబోయే ఆరు మాసాలలో నియోజకవర్గంలో పూర్తి నీటి సమస్య పరిష్కారం
### రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి సూర్య వాస్తవం

రాబోయే ఆరు మాసాలలో రాయచోటి, నియోజకవర్గంలో పూర్తి నీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు త్రాగు, సాగు నీటిసమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా రాయచోటి నియోజకవర్గంలో రాబోయే ఆరు మాసాలలో పూర్తి నీటి సమస్య పరిష్కరించేందుకు ఒక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. గతంలో నియోజకవర్గ ప్రజలు నీటి సమస్యతో నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. దీంతో రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లి, చిన్నమండెం, గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం,ఈ ఆరు మండలాలలో ప్రజలకు ఎక్కడ కూడా నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే జిల్లాలో ఎక్కడెక్కడ నీటి సమస్య ఉందో గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం నీటి సమస్య కొరకు బోర్లు వేయించడం, పైప్లైన్ ల మరమ్మతులు చేపట్టడం, నిరుపయోగంలో ఉన్న మంచినీటి పథకాలను ఉ పయోగంలోకి తీసుకురావడం, వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఆదివారం నాడు నియోజకవర్గంలోని రామాపురం మండలం నందలి నల్లగుట్ట పల్లి హరిజనవాడ నందు అదేవిధంగా సంబేపల్లి మండలంలోని దుద్యాల గ్రామం నందలి దిగువ మాదిగ పల్లెల్లో రెండు కొత్త బోర్లను మంత్రి సోదరులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది.జిల్లాలోని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఎక్కడ నీటి సమస్య ఉన్న వెంటనే స్పందించి పరిష్కరించాలని వారికి సూచించడం జరిగిందన్నారు. ఇక రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రజలు, ప్రతి ఒక్కరూ సహకరించి రాయచోటిని నీటి సమస్య రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలన్నారు.

## ఆల్ రాయాన్ టూర్స్ వారి అద్వర్యంలో హజ్, ఉమ్రా యాత్ర పై అవగాహనా సదస్సు

అనంతపురం (సూర్య వాస్తవం):

అనంతపురం జిల్లా నుండి ఉమ్రా యాత్ర కి వెళ్తున్న హాజీలకు అల్ రాయల్ టూర్స్ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు ను ఏర్పాటు చేశారు. ఆదివారం నాడు స్థానిక అజాద్ ఫన్షన్ హాల్ ఈ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షకీల్ షఫీ హాజరయ్యారు. ఉమ్రా యాత్ర కు వెళ్తున్న వారికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం షకీల్ షఫీ చేతులమీదుగా యాత్రికులకు బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ యాత్ర ను పూర్తి చేయాలని కోరారు. హజ్ యాత్ర అత్యంత పవిత్రమైనదనీ ఈ యాత్ర లో భాగంగా మక్కా మరియు మదీనాను సందర్శించడం అత్యంత పుణ్య కార్యమని అయన తెలియజేశారు. ఉమ్రా కు వెళ్లే వారికి ఈ అవకాశం ఎంతో ఉన్నతమైనదని తెలిపారు. ఉమ్రా యాత్రికులతో రాష్ట్ర, జిల్లా ప్రజల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఖాజీ జహీద్ హుస్సేన్,ఇంతియాజ్,అంజాద్ ఖాన్,జీలన,షౌకత్ ఖాన్,బాషా,షైక్ నూర్,బాబాజీ,అసిఫ్, అబుసలహా,ఖాజా,రహంతుల్లా,శేక్షావలి తదితరులు



పాల్గొన్నారు.

## రాయచోటి నియోజకవర్గ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో తీసుకెళ్ళాము

### రాయచోటిని జిల్లా కేంద్రంగా చేయడానికి శ్రీకాంత్ రెడ్డి కృషి మరువలేనిది
### దిన్నెపాడు గ్రామం లోని కోమటివారి చెరువు కట్ట కు రూ.3 కోట్ల నిధులు మంజూరుకు మంత్రివర్యులు చొరవ చూపాలి

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం

రాయచోటి నియోజకవర్గం ప్రాంతాన్ని తాము అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించి ముందుకు తీసుకువెళ్లామని లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ఒక విందు కార్యక్రమానికి హాజరైన ఆయన స్థానిక నేతలతో కలిసి ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మోహన్ రెడ్డి మాట్లాడుతూ తాను,తన కుమారుడు అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు గడికోట శ్రీకాంత్ రెడ్డి రాయచోటి నియోజకవర్గంను అభివృద్ధి చేయడానికి తమ వంతు కృషి చేశామన్నారు. 2004 నుండి 2009 మధ్య కాలంలో అప్పటి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వెలిగల్లు ప్రాజెక్టు పూర్తి కావడానికి తగినన్ని నిధులు సమకూర్చడంతో నేడు ఆ ప్రాజెక్టు నిండుకుండలా అటు రాయచోటి ప్రాంతానికి తాగునీటిని అందించడం తోపాటు ఇటు గాలివీడు, లక్కిరెడ్డిపల్లె,రామాపురం మండలాల పరిధిలోని కాలువలకు మరమ్మతులు చేసి చెరువులకు సాగునీటిని అందించడంతో ఆ ప్రాంతాల పరిధిలోని బోరు బావుల్లో నీటి శాతం పెరిగి తాగునీటికి కూడా ఇబ్బందులు లేకుండా ప్రజలు సద్వినియోగం చేసుకున్నారన్నారు.అప్పట్లో రోళ్ళమడుగు నీటి పథకం ద్వారా వీరబల్లి,రామాపురం , లక్కిరెడ్డిపల్లె మండలాలకు కూడా పైప్ లైన్ ద్వారా తాగు నీటిని అందించడానికి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి అడిగిన వెంటనే నిధులు అందించి పనులు పూర్తి చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. అప్పట్లోనే రాయచోటి ప్రాంతానికి రింగ్ రోడ్డు ఏర్పాటుకు కూడా మంజూరు చేయించి పనులు మొదలు పెట్టేలా చేశామన్నారు.2019 లో వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాయచోటిని జిల్లా కేంద్రంగా చేయడానికి శ్రీకాంత్ రెడ్డి తనకు వరించే మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదులుకొని, ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో జిల్లా కేంద్రాన్ని తీసుకొచ్చి 99 శాఖలను రాయచోటికి తీసుకొచ్చారన్నారు. రాయచోటి నడిబొడ్డులో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సర్వాంగ సుందరంగా నిర్మించడానికి శ్రీకాంత్ రెడ్డి పట్టు వదలని విక్రమార్కుడు లాగా అప్పట్లో సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. రాయచోటిలో కలెక్టర్ కార్యాలయం మొదలుకొని ఆర్టీసీ బస్టాండు,మున్సిపల్ కార్యాలయం,ప్రతి వార్డులలోనూ సిమెంట్ రోడ్లను నిర్మించడం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.



కాలేటి వాగు ఎత్తిపోతల పథకం ద్వారా లక్కిరెడ్డిపల్లె, రామాపురం మండలాల పరిధిలోని అన్ని చెరువులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో పనులు చేపట్టడం జరిగిందన్నారు.ప్రస్తుతం కోనంపేట వరకు పూర్తయిన కాలేటి వాగు పైపులైన్ పనులను జిల్లా స్థాయి అధికారులు చొరవ చూపి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మిగిలిన పనులు పూర్తి చేయిస్తే ఈ ప్రాంత ప్రజలు , రైతులు కు పూర్తి స్థాయిలో మేలు చేకూరుతుందన్నారు. వెలుగల్లు కాలువ ద్వారా రామాపురం మండలానికి వెళ్లే మార్గంలో దిన్నెపాడు గ్రామం కోమటివారి చెరువు కట్ట నిర్మించడానికి రూ.3 కోట్లతో ప్రతిపాదనలు పంపడం జరిగిందని,అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించెందుకు కృషి చేస్తే రామాపురం మండలము లోనీ చెరువులకు కూడా వెలిగళ్ళు నీరు చేరడానికి వీలు కలుగుతుందన్నారు. గత ఏడాది వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా లక్కిరెడ్డిపల్లి , రామాపురం మండలాలకు చెందిన రైతులు బాగుండాలని ఆలోచనతో శ్రీకాంత్ రెడ్డి కాలువలకు మరమ్మతులు చేయించి సాగునీరు అందించడంతో రైతులు వరి, వేరుశనగ వంటి పంటలు సాగు చేసుకోవడంతో పాటు వర్షాలు లేని సమయంలో మామిడి రైతులు వెలుగళ్ళు నీటిని సద్వినియోగం చేసుకున్నారన్నారు.ప్రస్తుతం రైతులు వర్షాలు లేక, పెట్టిన పంటలు ఎక్కడ చేతికి అందుతాయో లేదో అని దీన స్థితిలో ఉన్నారని,వరి నాట్లు వేసుకునే సమయం కూడా చేజారిపోతొందనే ఆలోచనల్లో ఉన్నారని, ప్రస్తుత సమయంలో వెలిగల్లు నీటిని కాలువలు ద్వారా చెరువులకు అందజేస్తే రైతులు పంటలు సాగు చేసుకోవడానికి అవకాశం కల్పించిన వారవుతారని, దీనిపై ఉ న్నత స్థాయి అధికారులతో చర్చించి రైతుల పక్షాన నిలబడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## జూలై 29న సోమవారం కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం)

### మండల, డివిజన్ స్థాయిలో పరిష్కారం దొరకని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమంకు రాగలరు

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి సూర్య వాస్తవం

ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు జూలై 29న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార



వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

## పూల అంగళ్లు ఆక్రమణలను తొలగించండి మహాప్రభో, అంటున్న స్థానిక ప్రజలు

రైల్వే కోడూరు సూర్య వాస్తవం,

రైల్వే కోడూరు పట్టణంలోని స్థానిక టోల్ గేట్ సమీపంలో గాంధీ బొమ్మ వద్ద ఆనుకుని ఉన్న పూల అంగళ్లు పూర్తిస్థాయిలో వాహనాలకు ప్రయాణికులకు పాదాచారులకు అందరికీ ఆటంకంగా ఏర్పడిందని వాటిని పూర్తిస్థాయిలో తొలగిస్తే రవాణా సౌకర్యానికి సౌలభ్యంగా ఉంటుందని పట్టణ ప్రజలు తెలియజేస్తున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఉన్న విద్యుత్ బిల్లులు చెల్లించే



కార్యాలయం సబ్ ట్రెజరీ కార్యాలయాలు కూడా కనపడకుండా పూర్తిస్థాయిలో ఆక్రమణ చేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా వీరు యదేచ్ఛగా ఎటువంటి బాడుగులు లేకుండా లక్షలాది రూపాయల వ్యాపారాలు చేస్తూ దౌర్జన్యకాండ కూడా దిగుతున్నారని చాలామంది ప్రజలు విమర్శిస్తూ, విలేకరులు ఇటువంటి వాటిపై వార్తలు రాయచ్చు కదా అని బహిరంగంగా విమర్శిస్తున్నారు. పట్టణంలో దాదాపు 40 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో వ్యాపారం చేసుకుంటూ లక్షలాది రూపాయలు కూడ పెట్టి ప్రయాణికులకు పాదాచారులకు ఆటంకాలను కలిగిస్తున్న విషయం మీద పంచాయతీ అధికారులు చొరవ చూపి వీరికి పంచాయతీ గదులను లేదా వారికి బంకులు రూపంలో ఏర్పాటు చేస్తే ఎవరికి ఎటువంటి ఆటంకం ఉండదని అంటున్నారు. ఆగస్టు 15నపట్టణంలో ర్యాలీలు నిరసన కార్యక్రమాలు చేపడితే పూర్తిస్థాయిలో అన్ని వర్గాల వారికి ఆటంకంగా ఈ పూల బంకులు ఏర్పడ్డాయి. ఇప్పటికైనా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉన్నతాధికారులు వీరిపై ప్రత్యేక చొరవ చూపి ఆటంకంగా ఉన్న పూల అంగళ్లను ప్రక్కకు తీసివేసే విధంగా కృషి చేయాలని పంచాయతీ అధికారులకు పట్టణ ప్రజలు సూచిస్తున్నారు.

## జాతీయ రహదారిలో గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి

దువ్వూరు, సూర్య వాస్తవం : కడప కర్నూలు జాతీయ రహదారిలోని బయనపల్లె గ్రామ సమీపంలో జాతీయ రహదారిలో గుర్తు తెలియని వాహనం ఢీకొని తిమ్మిశెట్టి శారద అనే మహిళ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ బైనపల్లి గ్రామానికి చెందిన విజయభారతి ఫిర్యాదు మేరకు తన తల్లి తిమ్మిశెట్టి శారద( 57 )మతిస్థిమితం లేక అప్పుడప్పుడు ఇల్లు విడిచి వెళు తుంటుందని ఆదివారం తెల్లవారుజామున



కూడా ఇంటి నుంచి వెళ్లి జాతీయ రహదారిలో వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందినట్లు పోలీసులకు తెలిపారు. మృతురాలికి భర్త, కుమారుడు గతంలో మృతి చెందినట్లు తెలిసింది. వీరి స్వగ్రామం మండల పరిధిలోని పెద్దలబాకరాపేట గ్రామం, భర్త కుమారుడు చనిపోవడంతో కూతురు విజయభారతి దగ్గర ఉండేదని భారతి తెలిపినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

## నిరుపయోగంగా ఉన్న పార్కును ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధిగాల్ల శ్రీనివాసులు

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం

లక్కిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న గ్రామ ఉద్యానవన పార్క్ ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధిగాళ్ళ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం నిరుపయోగంగా ఉన్న పార్కును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి టిడిపి ప్రభుత్వం 2018 ప్రస్తుత విద్యాశాఖ మరియు ఐటి మంత్రి నారా లోకేష్ ప్రారంభించిన ఈ పార్క్ కొన్ని నెలలపాటు గ్రామ ప్రజల మానసిక ప్రశాంతత కోసం పార్కుకు వచ్చి గడిపేవారు అని,తదనంతరం వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం రావడం వల్ల పార్కును పూర్తిగా నిర్లక్ష్యం చేసి పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగిపోయి మందు బాబులకు అడ్డగా మారడంతో అటువైపు మహిళలు, చిన్నపిల్లలు వెళ్లి కాసేపు ఆడుకోవాలన్న,వాకింగ్ చేయాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు. కావున నిరుపయోగంగా ఉన్న ఈ పార్కును అధికారులు చొరవ చూపి గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అబ్బాస్, రామాంజనేయులు, వీరాంజనేయులు, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు



సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## జనసేన క్రియాశీలక సభ్యత్వం నమోదు

ఐరాల సూర్య వాస్తవం: జూలై.

ఐరాల మండల జనసేన నాయకులు శ్రీనివాసులు,చైతన్య ఆధ్వర్యంలో కాణిపాకంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా సాగుతోంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎం. మహేష్ స్వరో మాట్లాడుతూ, జనసేన పార్టీ నాలుగవ క్రియాశీలక సభ్యత్వ నమోదు మహా యజ్ఞంలో భాగంగా జనసేనాని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలమేరకు




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో జనసైనికులు ఎంతో ఉత్సాహంతో క్రియాశీలక సభ్యత్వ నమోదులో పాల్గొనడం చాలా గర్వంగా ఉందని ఇదే రెట్టింపు ఉత్సాహంతో భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి నిర్మాణాత్మక కార్యాచరణకి ప్రతి ఒక్కరు కృషి చేస్తామని తెలిపారు. క్రియాశీలక సభ్యత్వం చేసుకున్న ప్రతి ఒక్కరికి జనసేన పార్టీ అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని మహేష్ స్వరో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్,జనరల్ సెక్రెటరీ చైతన్య,తవణంపల్లి అశోక్ కుమార్, పిఎస్పీకే తేజ,ప్రదీప్,ప్రశాంత్ కుమార్,యువరాజ్ స్వరో,నవీన్,నరేష్,దినేష్,చైతన్య, మణి తదితర జనసైనికులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.

## విద్యార్థులకు కుప్పం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి వితరణ

శాంతిపురం జూలై 28 సూర్య వాస్తవం

కుప్పం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నారా భువనేశ్వరమ్మ చేతుల మీదుగా దండికుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రిని



వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అడ్వైజర్ మహేష్ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో నాలుగు రోజులపాటు పర్యటించడానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనమ్మ చేతులు మీదుగా విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందివ్వడం తమకెంతో ఆనందంగా ఉందని తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన కుప్పంలో లయన్స్ క్లబ్ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు గుర్తించి లయన్స్ క్లబ్ వారిని అభినందించారని తెలిపారు. ఇలాంటి ప్రజాసేవకు ప్రతి ఒక్కరు నడుం బిగించి ప్రజా సేవలో పాల్గొనాలని ఆమె తెలిపినట్టు మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, నాయకులు డా సురేష్ బాబు , విశ్వనాథ్ నాయుడు , ఉదయ్ కుమార్, క్లబ్ సభ్యులు చరణ్, పలువురు పాల్గొన్నారు.

## ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):

ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా ఆదివారం శ్రీరాములపేట నందు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీనుద్దేశించి శ్రీరాములపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భరత్



నారాయణ మాట్లాడుతు ప్రస్తుతం కాలేయ వ్యాధి ప్రపంచంలో అధికంగా ప్రభలుతుందని, ప్రపంచ ఆరోగ్య సంస్థ వైరస్ వల్ల వచ్చే కాలేయ వ్యాధులను 2030 సంవత్సరానికి ప్రపంచం నుండి నిర్మూలించాలని ప్రణాళిక చేస్తుందని, ఈ వ్యాధి శుభ్రం లేని శిరెంజెస్, నీడిల్స్, మరియు బ్లేడ్స్ ద్వారా, శుభ్రంగా లేని రక్తంను ఎక్కించటం వలన, విచ్చలవిడి శృంగారం ద్వారా వ్యాపిస్తుందని ఈ వ్యాధి నివారణ కోసం టెస్ట్ ల ద్వారా వైరల్ హెపటైటిస్ ను గుర్తించి తద్వారా తగిన చికిత్స తీసుకోవాలని, అలాగే హెపటైటిస్ బి టీకాలు వేయించు కోవాలని,ముఖ్యంగా గర్భవతులందరు తప్పకుండా నిర్ధారణ పరీక్షలు చేయించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, ఏ యన్ ఎం మరియు ఆశ లు పాల్గొన్నారు.

## లారీని ఢీకొట్టిన టెంపో

చంద్రగిరి సూర్య వాస్తవం:

తిరుపతి-చిత్తూరు మార్గంలో కాశిపెంట్ల హెరిటేజ్ సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. తిరుపతి నుంచి చిత్తూరు వెళ్తున్న టెంపో ట్రావెలర్ అదుపు తప్పి ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో టెంపో డ్రైవర్తో పాటు మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సహకారంతో పోలీసులు గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు.



# అమరావతి అభివృద్ధిపై ఫోకస్ పెడుతున్నాం

## కేంద్ర బడ్జెట్‌పై కేంద్రమంత్రి పెమ్మసాని

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తమను సంతృప్తి పరిచిందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఏపీకి జరిగిన న్యాయం చాలా సంతోషాన్ని ఇచ్చిందని వివరించారు. గత ఐదేళ్లుగా రాష్ట్రానికి కేంద్రం నిధులు ఎలా ఉంటాయో తెలియని దుస్థితి నెలకొందని అన్నారు. కానీ, కూటమి అధికారంలోకి రాగానే అమరావతికి రూ. 15 వేల కోట్లు, రైల్వే బడ్జెట్ నిధులు రావడం సంతోషదాయకమని చెప్పారు. ఈ ప్రభుత్వరో అధికారంలోకి వచ్చిన తర్వాత భారత దేశంలో జీడీపీ రేటు పెరగడం కూడా శు భపరిణామం అని వివరించారు. 45 కోట్ల మంది నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో ఉద్యోగావకాశాలు వస్తాయని, రూ. 100 కోట్ల వ్యాపారాలు చేయడానికి, ఇండస్ట్రియల్ కారిడార్, గ్రామస్థాయిలో 25 వేల గ్రామాలకు రోడ్ల నిర్మాణం చేపడుతామని వివరించారు. సోలార్ సబ్సిడీ 1 కోటి మందికి అవకాశం కల్పిస్తామని, రాబోయే రోజుల్లో రూరల్ పరిధిలో 2 కోట్ల ఇళ్లు, అర్బన్ పరిధిలో 1 కోటి ఇళ్ల నిర్మాణం చేపడుతామని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ పై ప్రధాన దృష్టి సారించారని చెప్పారు. రైతన్నలకు కావాల్సిన నూతన వంగడాల తయారీపైనా దృష్టిపెడుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్రానికి అన్ని కలిపి దాదాపు రూ.80 వేల కోట్ల నిధులు మంజూరు చేయడానికి కేంద్ర బడ్జెట్ నిర్ణయించిందని వివరించారు. ఆయుష్మాన్ భారత్ పేరుతో 56 లక్షల రూపాయల ఆరోగ్య బీమా పొందే



అవకాశం ఉందన్నారు. జలజీవన్ మిషన్ పేరుతో ప్రతి ఇంటికి కుళాయి అందించే అవకాశం ఉన్నదని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తుందని హామీ ఇచ్చారని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వివరించారు. నరేగా నిధులను గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని, తాము ఆ నిధులను సద్వినియోగం చేస్తామని తెలిపారు. కేంద్రం నుంచి సత్సంబంధాలు కలిగి అమరావతి రాజధాని అభివృద్ధి క ార్యక్రమాలపై దృష్టి సారిస్తామని చెప్పారు. గత ఐదేళ్లుగా మీడియాను సైతం దగ్గరికి రానీయకుండా.. గత ప్రభుత్వాన్ని ఎవరూ ప్రశ్నించలేకపోయారని వివరించారు. ఏపీలో 50 కోట్లతో పోస్టల్ డిపార్ట్‌మెంట్ కమ్యూనికేషన్ బిల్డింగ్ నిర్మాణం చేపడతామని కేంద్రమంత్రి వివరించారు. అనేక ప్రైవేట్ టెలికమ్యూనికేషన్ సంస్థలు రేట్లు పెంచిన మాట వాస్తవమేనని, ఈ సందర్భంలోనే బీఎస్ఎన్ఎల్ గురించి చర్చ జరుగుతున్నదని తెలిపారు. బీఎస్ఎన్ఎల్ వెనుకబడటానికి ప్రధానకారణం దానిపై దృష్టి పెట్టకపోవడమేనని చెప్పారు. త్వరలోనే ప్రభుత్వ టవర్స్ పెంచి పేదలకు టెలి కమ్యూనికేషన్స్ సేవలు అందిస్తామని తెలిపారు.

# ఎర్రకాలువ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం

## మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఉండ్రాజవరం, నిడదవోలులలో మంత్రుల బృందం పర్యటన

ఎర్ర కాలువ ముంపు వల్ల తూర్పుగోదావరి జిల్లాలో నష్టపోయిన పంట పొలాలను మంత్రుల బృందం పరిశీలించింది. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్‌లతో కూడిన మంత్రుల బృందం ఉండ్రాజవరం, నిడదవోలు మండల్లాల్లోని పలు గ్రామాల్లో ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించింది. జిల్లా కలెక్టర్ ప్రశాంతి పంట నష్టం వివరాలను మంత్రులకు వివరించారు. తాళ్లపాలెం గ్రామంలో వరద ముంపు వల్ల ఇళ్లలోకి నీరు చేరడంతో నష్టపోయిన బాధితులకు మంత్రులు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. భారీగా కురిసిన వర్షాలకు ఉభయగోదావరి జిల్లాల్లో పంటలు బాగా నష్టపోయాయని చెప్పారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఎర్ర కాలువ ప్రభావంతో 20 నియోజకవర్గాల్లో రైతులు పంట నష్టపోయారని చెప్పారు. గత ప్రభుత్వం తప్పిదాల వల్ల కాలువ పూడిక తీయకపోవడం, స్లూయిస్ మరమ్మతులు చేపట్టకపోవడం వల్ల రైతులకు నష్టం ఏర్పడిందన్నారు. భారీ వర్షాలకు కాలువకు పడిన గండ్లు యుద్ధ ప్రాతిపదికన పూడ్చాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎర్ర కాలువ ముంపు నుంచి రైతులను కాపాడేందుకు ఎంత ఖర్చయినా ఫర్వాలేదని, శాశ్వత వరద నివారణ చర్యలు చేపడతామని మంత్రి స్పష్టం చేశారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డును పునరుద్ధరించాలని మంత్రికి వినతి!

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డును పునరుద్ధరించాలని కడప పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ కోరారు. ఆదివారం ఆయన ఈ విషయమై న్యాయ మరియు మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్.ఎమ్.డి.ఫరూఖ్ కి నంద్యాలలోని ఆయన కార్యాలయంలో ఎలక్ట్రీషియన్ వెల్ ఫేర్ అసోషియేషన్ ్పిక, శాలువాతో పాటు వినతిపత్రం అందించారు. అనంతరం సుదర్శన్ మాట్లాడుతూ ప్రతి నిత్యం ప్రమాదపుటంచున పోరాడే ప్రైవేట్ విద్యుత్ కార్మికులు మరియు 45 రకాల యితర భవన నిర్మాణ కార్మికుల జీవితబీమా నిమిత్తం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు వివాహ బహుమతి, ప్రసూతి ప్రయోజనం, వైకల్య ఉపశమనం, ప్రాణాంతక ప్రమాద ఉపశమనం, సహజ మరణ ఉ పశమనం, అంత్యక్రియల ఖర్చులు, పింఛను పథకాలు కాకుండా వృత్తి నైపుణ్యాభివృద్ధి శిక్షణ లాంటి సంక్షేమ పథకాలు ఏర్పాటుచేసి భవన నిర్మాణ కార్మికులనందరినీ గత ప్రభుత్వాలు ఆదుకుంటే అబద్ధపు వాగ్దానాలతో, అసత్య ప్రచారాలతో అధికారంలోకి వచ్చిన వైఎస్.జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వం మన భవన నిర్మాణ కార్మికులకు సంబంధించి గడచిన ఐదేళ్లలో సెస్ రూపంలో మాకు రావలిసిన దాదాపు ₹ 1970 కోట్ల రూపాయిలు నిధులను పక్కదారి మళ్ళించి పథకాల పేరుతో స్వాహా చేయడమే కాకుండా గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆదరణ పథకం కింద యిచ్చిన పనిముట్లు యివ్వకుండా, కార్మికులకు యేమైనా ప్రమాదాలు జరిగితే వచ్చే లాభాలు నిలిపివేసి, సహజ మరణానికి సంబంధించిన క్లైయిమ్స్ కూడా గత ఐదేళ్ళు మంజూరు చేయకపోగా అధికారంలోకి వచ్చిననాటి నుండి కార్మికులను చిన్నచూపు చూడడమే కాకుండా ఒకపక్క కరోనా లాంటి మహమ్మారితో మన కార్మికుల కుటుంబాలు కుదేలై ఇంటి అద్దెలు కట్టలేక, కనీసం పూట కూడా గడవని పరిస్థితుల్లో మేము వుంటే మరోవైపు ఇసుక, సిమెంట్, స్టీల్ ధరలు ఆకాశమంత ఎత్తుకు పెంచివేసి మాకు పనులు లేకుండా చేసి, మమ్మల్ని పస్తులు పెట్టిన వైనాన్ని గుర్తుచేస్తూ ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం ఏర్పడినందున మన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డును తిరిగి పునరుద్ధరించి, మాకు రావలసిన నిధులు వెంటనే విడుదల చేయించి సదరు కార్మిక సోదర సోదరీమణులకు సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని కోరారు. తక్షణమే స్పందించిన మంత్రి రానున్న




శాసనసభ సమావేశాల్లో మీ విషయం ప్రస్తావిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కడపజిల్లా ఎలక్ట్రీషియన్ అసోషియేషన్ మాజీ ప్రధానకార్యదర్శి ఎక్కలూరు ఆంజనేయులు, సీనియర్ ఎలక్ట్రీషియన్ తాళ్ళమాపురం కె.దస్తగిరి, సిజె.సమర, నంద్యాల ఎలక్ట్రీషియన్ అసోషియేషన్ ఉపాధ్యక్షులు ఎన్.ఎమ్.డి.రఫీ తదితరులు పాల్గొన్నారు.

# గోరింటాకుతో ప్రయోజనాలెన్నో..!.. ఆషాఢమాసంలోనే అధికంగా వాడే గోరింటాకు

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):

తన వర్ణం వలన చేతులకు, కాళ్లకూ అందాన్నిచ్చే అలంకార వస్తువుగా వాడబడుతుంది. ముఖ్యంగా ఆషాడమాసంలో ఈ గోరింటాకు పెట్టుకోవడం వలన శ్రీ మహాలక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుందని అదే ఈ చెట్టుజన్మకు సార్ధకత అని చెప్పిందట. అలాగే అందరూ గోరింటాకు చెట్టు ఆకుల పసరుతో చేతులు కాళ్లూ అందంగా తీర్చుకుంటు ఉంటారు అని వరం ఇచ్చింది. ఆసమయంలో కుంకుమకు సందేహం కలుగుతుంది. నుదుటన కూడా ఈ ఆకు వలన బొట్టు దిద్దుకుంటారేమో? అప్పుడు నా ప్రాధాన్యత తగ్గిపోతుందేమోనని సీతమ్మతో ఆ సందేహం చెప్పగా నుదుటన గోరింటాకు పండదు అంటుంది. కావాలంటే చూడండీ గోరింటాకు నుదుటన పండదు పెద్దోళ్ళు ఏంచెప్పినా దూరదృష్టితోనే చెబుతూ ఉంటారు గోరింటాకు చెట్టును ఆషాడ మాసంలో ఎవరు ప్రార్థిస్తారో వారి చేతుల్లో గోరింటాకు పెట్టుకుంటారో వారికి సకలసంపదలు, సుఖసంతోషాలు చేకూరుతాయి అని. వారి జీవితం సంతోషకరంగా ఉంటుందని చెప్తుంది. అందుకే ఆషాడ మాసంలో గోరింటాకును మహాలక్ష్మీదేవిని ధ్యానించి చేతులు పండేంతగా పెట్టుకుంటే మహిళలకు ఎలాంటి కష్టాలుండవని శ్రీ మహాలక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుందని పురాణాలు చెప్తున్నా యి. ఆషాడ మాసంలో చేతులకు గోరింట పెట్టుకోవడం ఒక ఆచారంగా మన సమాజంలో స్థిరపడింది. అలంకరణలో భాగమని భావించినా, దీని వెనుక ఎన్నో ప్రత్యేకతలు దాగి ఉన్నాయి. గోరింటాకు మహిళల చేతులకూ, పాదాలకూ అందాన్ని రెట్టింపు



చేస్తుంది. ఇదేదో అలంకరణ కోసం తెచ్చిన ఆడంబరం కాదు. గోరింటాకు పెట్టుకోవడం వెనుక ఎన్నో ప్రయోజనాలు దాగి ఉన్నాయి. ఆషాఢ మాసంలో గోరింటాకు కవచంగా పనిచేస్తుంది. గోరింటాకు ఒత్తిడిని, వేడిని తగ్గిస్తుంది. స్త్రీ అరచేతి మధ్యలో గర్భాశయానికి రక్తం చేరవేసే ప్రధాన నాడులు ఉంటాయి. గోరింటాకు

**గోరింటాకు... మహిళలు అధికంగా ఇష్టపడతారు. ఈ గోరింటాకు ఎంత ఎర్రగా పండితే అంత గొప్ప భర్త వస్తాడని విశ్వాసం. కాగా ఆషాఢమాసంలోనే అధికంగా ఈ గోరింటాకు పెట్టుకుంటారు. గోరింటాకు చరిత్ర ఏమిటో తెలుసుకుందాం.. సీతాదేవి లంకలోని అశోక వనంలో తాను ఉన్నంత కాలం ప్రతి రోజు తన కష్టాలను గోరింటాకు చెట్టుతో చెప్పుకునేదట. రావణసంహారం అనంతరం అయోధ్యకు తిరిగి సీతాదేవి వెళ్లేటప్పుడు ఈ గోరింటాకు చెట్టుకు తాను ఏదైనా చేయాలని అనుకున్నదట. ఇందులో భాగంగానే సీతమ్మ గోరింటాకు చెట్టును వరం కోరుకోమంది. దానికి గోరింటాకు చెట్టు మాత్రం తనకు ఎలాంటి వరాలొద్దని చెప్పింది. ప్రస్తుతం నీ మోము ఎలా సంతోషంతో కళకళలాడుతుందో సీతమ్మలాగానే లోకంలోని మహిళలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించిందట. అందుకు గోరింటాకు చెట్టు నిజాయితీకి సీతాదేవి మెచ్చి గోరింటాకు చెట్టుకు ఓ వరం ఇచ్చింది,అది ఇకపై స్త్రీ సౌభాగ్యం చిహ్నంగా ఈ గోరింటాకు మానవలోకంలో ప్రసిద్ధి చెందుతుంది.**

వాతావరణ ప్రభావం వల్ల అనేక సూక్ష్మ క్రిములు వ్యాపిస్తూ ఉంటాయి. వానల రాకతో గాలిలో, నీటిలో వీటి శాతం ఎక్కువగా ఉంటుంది. తేమలో ఉండే సూక్ష్మ క్రిముల ప్రభావం చేతులు ద్వారా, పాదాల ద్వారా చర్మరంధ్రాల గుండా శరీరంలో ప్రవేశిం చకుండా ఆ నాడుల్లో ఏర్పడే అతి ఉష్ణాన్ని లాగేస్తుందని, తద్వారా గర్భాశయ దోషాలు తొలగిపోతాయని చెబుతున్నది ఆయుర్వేదం. ఇంత విశిష్టత ఉన్న ఈ గోరింటాకును ప్రతి ఒక్కరూ ఆషాడమాసంలో పెట్టుకుంటే బాగుంటుందని ఆశిద్దాం.

# ఆటో ఢీకొని ఐదుగురికి తీవ్ర గాయాలు..

## ఒకరి పరిస్థితి ఆందోళనకరం...

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :

ఆటో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి అదుపుతప్పి రోడ్డు పక్కన నడిచి వెళు



తున్న మరో వ్యక్తిని ఢీకొనడంతో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం రాత్రి మదనపల్లి నిమ్మనపల్లి రోడ్డు లోని వశిష్ట స్కూల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదానికి సంబంధించి, రవికుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. దంపతులు హుస్సేన్(35), అరబ్ జాన్(25) లు తన ఇద్దరు పిల్లలు సన 8 సాహుల్ (10)లను బైకులో కూర్చోబెట్టుకొని సొంత పని మీద మదనపల్లికి వస్తుండగా వసిస్తా స్కూల్ వద్ద వెనుక నుంచి వేగంగా వచ్చిన ఆటో బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో దంపతులతో పాటు వారి ఇద్దరు పిల్లలు గాయపడగా నిమ్మనపల్లి మండలం పిట్టమండ్లపల్లి కు చెందిన నరసింహులు నాయుడు (70) తీవ్రంగా గాయపడ్డాడు. బాధితులను 108 లో వెంటనే మదనపల్లి జిల్లా



ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్సల అనంతరం నరసింహులు నాయుడుని తిరుపతి రుయాకు తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆటో వదిలి డ్రైవర్ పరారు కావడంతో పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వేరువేరు ప్రమాదాల్లో ఐదుగురికి గాయాలు

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :

మదనపల్లె డివిజన్ లోని మొలకలచెరువు, బి.కొత్తకోట కురబలకోట మండలాల పరిధిలో ఆదివారం మూడు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈ ప్రమాదాల్లో ఐదుగురు గాయపడి మదనపల్లి జిల్లా ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. పోలీసుల కథనం మేరకు.. మదనపల్లి పట్టణం నీరు గట్టు వారి పల్లెకు చెందిన మైనర్ విద్యార్థులు



ముగ్గురు బైక్ లో హార్సిలీ హిల్స్ కు వెళుతుండగా మార్గమధ్యంలోని కురబలకోట మండలం చేనేత నగర వద్ద టాటా ఏసీ వాహనం ఢీకొని విద్యార్థులు ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను స్థానికులు వెంటనే 108లో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు వైద్యం అందించడంతో కోలు కుంటున్నారు. బి.కొత్తకోట మండలం, కాసిపల్లెకు చెందిన శివకుమార్, (38) ని కంబాలపల్లె వద్ద ప్రయివేట్ బస్సు ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని కుటుంబీకులు వెంటనే మదనపల్లికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. మొలక చెరువు మండలం, మద్ది నాయుని పల్లె గ్రామం, గుండ్రాజు పల్లి కు చెందిన దంపతులు గోవర్ధన్ 45 మంజుల 35లు బైకులకు సొంత పనిమీద కూర కాయల పూట వద్దకు వెళుతుండగా కూరగాయల కోట బైపాస్ లో కారు ఢీకొనితీవ్రంగా గాయపడ్డారు. బాధితులను మదనపల్లి కు తరలించగా చికిత్స పొందుతున్నారు. పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## ముంబై ఎయిర్‌పోర్ట్‌లో సోనాక్షి సిన్హాకు చేదు అనుభవం

ముంబై ఎయిర్‌పోర్ట్‌లో బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హాకు చేదు అనుభవం ఎదురైంది. విమానాశ్రయం లోపలికి వెళ్తుండగా ఆమెను సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. డ్రస్‌కు తగ్గట్టుగా ఆమె మ్యాచింగ్ బ్లాక్ గ్లాసెస్ ధరించింది. ఆమెను గుర్తుపట్టలేకపోయారు. దీంతో బ్లాక్ గ్లాసెస్ తీయించిన తర్వాతనే లోపలికి పంపించారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సోనాక్షి సిన్హా ఇటీవలే జహీర్ ఇక్బాల్‌ను సివిల్ కోర్టులో తన కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో వివాహం చేసుకుంది. అనంతరం ముంబైలోని బాస్టిన్‌లో గ్రాండ్ రిసెప్షన్ జరిగింది. అయితే ఆమె ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలోకి సోనాక్షి సిన్హా వెళ్తోంది. అయితే సాధారణ ప్రయాణికుల మాదిరిగానే భద్రతా సిబ్బంది తనిఖీ చేశారు. సోనాక్షి వంతు వచ్చినప్పుడు ప్రొటోకాల్ ప్రకారం ఆమెను ఐడీ కార్డు చూపించమని అడిగారు. అనంతరం ఆమె కళ్లద్దాలు తీయమని అడిగారు. దీంతో ఆమె చిరునవ్వుతో సన్ గ్లాసెస్ తీసింది. వెంటనే ఆమెను గుర్తుపట్టి లోపలికి పంపించారు. ఆమె బ్లాక్ బ్లేజర్, బ్లూ జీన్స్, మ్యాచింగ్ బ్యాగ్, బ్లాక్ గ్లాసెస్ ధరించింది. ప్రస్తుతం ఇందుకు సంభందించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. అయితే భద్రతా సిబ్బందిని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. సెలబ్రిటీ హోదాతో సంబంధం లేకుండా తనిఖీ చేయడం శెభాష్ అంటూ కొనియాడుతున్నారు. ఇదిలా ఉంటే శుక్రవారమే సోనాక్షి బ్యాచిలర్ పార్టీ ఇచ్చింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను కూడా ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది.



## బాలయ్య అభిమానులకు గుడ్ న్యూస్!

1974లో విడుదలైన 'తాతమ్మ కల' చిత్రంతో తన సినీ కెరీర్ ను ప్రారంభించిన నందమూరి బాలకృష్ణ ఈ ఏడాదితో 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ నెలలో రెండు తెలుగు రాష్ట్రాలలో బాలయ్య గోల్డెన్ జూబ్లీ సెలెబ్రేషన్స్ ఘనంగా నిర్వహించబోతున్నారు. నందమూరి వసుంధర, నందమూరి తేజస్విని పుట్టినరోజు శుభ సందర్భంగా %చీదీఖ% హెల్పింగ్ హ్యాండ్స్ బిగ్ అనౌన్స్ మెంట్ చేసింది. 50 వసంతాల బాలయ్య సినీ స్వర్ణోత్సవ సంబరాలను %చీదీఖ ఎజూా×చీ+ నూచీణూ% ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లో అత్యంత వైభవంగా.. లక్షలాది అభిమానుల సమక్షంలో.. అతిరథమహారథులు మధ్య చరిత్రలో శాశ్వతంగా నిల్చిపోయేలా జరపాలని ఘనంగా ఏర్పాట్లు జరగనున్నాయి. ఈ స్వర్ణోత్సవ సంబరం తెలుగు చలనచిత్ర పరిశ్రమ సెప్టెంబర్ 1 హైదరాబాద్ లో నిర్వహించిన తర్వాత ఆంధ్రప్రదేశ్ లో పెద్దఎత్తున జరగనుంది. "మన ప్రాణానికి ప్రాణంగా ప్రేమించే మన బాలయ్య కోసం మనమందరం చేసే అతిపెద్ద పండుగ ... ఈ పండుగలో అన్న %చీ=% అభిమానులు , ప్రతి నందమూరి అభిమాన సోదరులందరూ పాల్గొనాలని మనవి. ఈ అవకాశం కల్పించిన బాలయ్య గారికి కృతజ్ఞతలు. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తాము." అని %చీదీఖ% హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండర్ అనంతపురం జగన్ తెలిపారు.




## ఇండస్ట్రీలో ఉన్నంత వరకు నా సహకారం ఉంటుంది

తెలుగు వారికి ఆట విడుపు సినిమా. ప్రతి తెలుగు సినిమా విడుదలను తెలుగు ప్రేక్షకులు పండుగలా భావిస్తారు. సినిమాకు దర్శకుడు కెప్టెన్ అని చెప్పవచ్చు. దర్శకుల అభ్యున్నతికి నెలకొల్పినదే 'తెలుగు చలనచిత్ర దర్శకుల సంఘం . తాజాగా ఈ సంఘం ఆధ్వర్యంలో దర్శక సంజీవని మహోత్సవ కార్యక్రమం జరిగింది. హైదరాబాద్ వేదికగా జరిగిన ఈ వేడుకలో హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వయసులో మీ అందరికంటే చిన్నవాడినైనా ఇందులో భాగం చేసినందుకు సంతోషంగా ఉంది. సక్సెస్ కాని దర్శకులు, నటులకు నెల జీతాలుండవు. ఆ జీవితం ఎలా ఉంటుందో నాకు తెలుసు. ప్రతిరోజూ జీవనపోరాటం చేయాల్సిందే. ఇలాంటి అసోసియేషన్ ఉందని తెలీదు. సాయిరాజేష్, శివ నిర్వాణ, వీర శంకర్‌లు నన్ను కలవడంతో తెలిసింది. ఇండస్ట్రీలో ఉన్నంత వరకూ తెలుగు ఫిల్మ్ డైరెక్టర్ అసోసియేషన్‌కి నా సహకారం ఉంటుంది. ఈరోజు ప్రవేశపెట్టిన హెల్త్‌కార్డ్స్, మధ్యాహ్న భోజన సదుపాయం ఉపయోగపడుతుందని ఆశిస్తున్నా." అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సినీ ప్రముఖులు టీజీ విశ్వ ప్రసాద్, పరుచూరి గోపాలకృష్ణ, తమ్మారెడ్డి భరద్వాజ, మెహర్ రమేశ్, ఎస్‌కెఎన్ తదితరులు హాజరయ్యారు. 2024 ఫిబ్రవరిలో (టీఎఫ్‌డీఏ) కి జరిగిన ఎన్నికల్లో వీరశంకర్ అధ్యక్షుడిగా, సీహెచ్ సుబ్బారెడ్డి ప్రధాన కార్యదర్శిగా, పీవీ రామారావు కోశాధికారిగా. సాయి రాజేష్, వశిష్ఠ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. డాక్టర్ దాసరి నారాయణరావు జయంతిని డైరెక్టర్స్ డే గా వ్యవహరిస్తున్నారు.



## పిల్లల విషయంలో ఇలాగేనా ఉండేది?

బుల్లితెర దగ్గర ఉన్నటువంటి టాప్ మోస్ట్ యాంకర్ లలో అనసూయ భరద్వాజ్ కూడా ఒకామె అని అందరికీ తెలుసు. తెలుగు బుల్లితెర దగ్గర యాంకరింగ్ లో అందంతో పాటుగా గ్లామర్ ని కూడా జోడించి అనసూయ మంచి ఫేమ్ ని సొంతం చేసుకుంది. కాగా స్మాల్ స్క్రీన్ నుంచి బిగ్ స్క్రీన్ మీదకి వచ్చినప్పటికీ తనకి లైఫ్ ఇచ్చిన స్మాల్ స్క్రీన్ ని కూడా ఆమె ఏమి పక్కన పెట్టలేదు. సమయం చూసుకుంటునే పలు షోలు చేయడమో లేదా హాజరు కావడమో చేస్తూనే ఉంది. ఇవి పక్కన పెడితే అనసూయకు కాంట్రవర్సీలు కూడా చాలా ఎక్కువే.. సోషల్ మీడియాలోకి మెయిన్ గా ట్విట్టర్ లోకి వచ్చింది అంటే ఏదొక కొత్త కాంట్రవర్సీ రైజ్ చేయడమే గ్యారెంటీ అన్నట్టుగా ఉంటుంది. కాగా రీసెంట్ గానే సెన్సేషనల్ హీరో విజయ్ దేవరకొండ విషయంలో చేసిన పలు కామెంట్స్ ఓ రేంజ్ లో వైరల్ గా మారగా మళ్ళీ ట్విట్టర్ వేదికగా తనపై కామెంట్స్ చేస్తున్న వారిపై షాకింగ్ పోస్ట్ పెట్టింది. దీనితో మరోసారి నెటిజన్స్ ఆమె గతాన్ని తవ్వడం మొదలు పెట్టారు. అలా అందరికీ నీతులు చెప్పే అనసూయ ఏం చేసిందో చూడండి అంటూ తనది చిన్న పిల్లల షోలో ఆమె వారితో బుగ్గ మీద, పేదల మీద ముద్దులు పెట్టించుకోవడం, ఇలాంటి చర్యలు వల్ల ఈమె చిన్న పిల్లలకి ఏమి చెప్తుంది అని ప్రశ్నించారు. కాగా ఇదే జుగుప్సాకర ఘటన పై టాలీవుడ్ ఫెమినిస్ట్ చిన్మయి శ్రీపాద పెట్టిన పోస్ట్ ఒకటి వైరల్ గా మారింది.చిన్న పిల్లలతో లేడీ యాంకర్ అది కూడా అసభ్యంగా ప్రవర్తిస్తూ ముద్దులు పెట్టుకుంటూ కనిపిస్తుంది. కాగా దీనిపై ప్రముఖ సింగర్ అలాగే స్టార్ హీరోయిన్ సమంతకి డబ్బింగ్ కూడా చెప్పిన ప్రముఖ లేడీ చిన్మయి శ్రీపాద పెట్టిన పోస్ట్ వైరల్ గా మారింది చిన్న పిల్లలతో అది కూడా లేడీ యాంకర్ మూతిపై ముద్దులు పెట్టించుకుంటే దానికి పెద్దవాళ్ళు నవ్వడం చీర్ చేస్తున్నారు. అసలు పిల్లల విషయంలో ఇలాగేనా ఉండేది? గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లాంటివి నేర్పించాలి అంటూ భగ్గుమంది. అలాగే అనసూయ పైనే వైరల్ అవుతున్న క్లిప్ ని తన స్టోరీలో స్టేటస్ పెట్టి ఇదే ఫీమేల్ యాంకర్ ప్లేస్ లో మగాడు ఉంది బాబు ప్లేస్ లో చిన్న పాప ఉంటే అప్పుడు కూడా ఈ సమాజం ఇలానే నవ్వుకుంటూ ఊరుకుంటుందా అంటూ షాకింగ్ పోస్ట్ పెట్టి ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనితో అనసూయకి మాత్రం స్ట్రాంగ్ కౌంటర్ లు కూడా తమ సాటి స్త్రీ నుంచే పడడం అనేది ఆసక్తిగా సోషక్ సోషల్ మీడియాలో అనసూయ చేష్టలు పడని వారిలో వైరల్ గా మారింది. మరి ఇది అనసూయ వరకు వెళ్లి ఏమన్నా కౌంటర్ ఇస్తుందో లేక సైలెంట్ గా స్కిప్ చేసేస్తుందో చూడాలి.





## శ్రీలంక బోల్తా పడింది అక్కడే..

కొత్త కోచ్.. కొత్త కెప్టెన్.. వరుసగా రెండు టోర్నీలు గెలిచింది.. ఇన్ని సానుకూల అంశాల మధ్య టీమిండియా శ్రీలంకలో అడుగుపెట్టింది.



తొలి అడుగును విజయవంతంగా వేసింది. శ్రీలంక పర్యటనను టీమిండియా విజయంతో మొదలుపెట్టింది. గౌతమ్ గంభీర్ %–% సూర్య కుమార్ యాదవ్ ద్వయం తమ ప్రయాణాన్ని అద్వితీయమైన విజయంతో షురూ చేసింది. మూడు టి20 మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా భారత జట్టు పల్లెకెలె వేదికగా జరిగిన మ్యాచ్లో శ్రీలంకపై 43 పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ అందుకుంది. ఈ గెలుపు ద్వారా మూడు టి20 సిరీస్ ను భారత్ 1–0 లీడ్ లో నిలిచింది. ఈ మ్యాచ్ లో సూర్య కుమార్ యాదవ్ సేన ముందుగా బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 213 రన్స్ చేసింది. కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ (26 బంతుల్లో 58) సూపర్ హాఫ్ సెంచరీ తో ఆకట్టుకున్నాడు. రిషబ్ పంత్ 33 బంతుల్లో 49, యశస్వి జైస్వాల్ 21 బంతుల్లో 40, గిల్ 15 బంతుల్లో 34 పరుగులు చేసి.. టీమిండియా భారీ స్కోర్ చేసేందుకు కారణమయ్యారు. శ్రీలంక బౌలర్లలో మతీషా పతీరణ 4/40 ఆకట్టుకోగా.. దిల్షాన్ మధు శంక, అసిత ఫెర్నాండో, హస రంగ తలా ఒక వికెట్ దక్కించుకున్నారు. అనంతరం 214 పరుగుల భారీ లక్ష్యాన్ని చేదించేందుకు రంగంలోకి దిగిన శ్రీలంక జట్టు 19.2 ఓవర్లలో 170 పరుగులకు కుప్పకూలి, 43 రన్స్ తేడాతో ఓటమిపాలైంది. శ్రీలంక బ్యాటర్లలో నిస్సాంక రాకెట్ వేగంతో ఆడాడు. 48 బాల్స్ లో 79 రన్స్ చేశాడు., కుశాల్ మెండిస్ 27 బంతుల్లో 45 రన్స్ చేసి అదరగొట్టాడు. తదుపరి ఆటగాళ్లు ఏమాత్రం ఆకట్టుకోలేదు. ఇక భారత బౌలర్లలో రియాన్ పరాగ్ మూడు వికెట్లు పడగొట్టాడు. అర్ష్ దీప్ సింగ్, అక్షర్ పటేల్ చెరో రెండు వికెట్లు సాధించారు. రవి బిష్ణోయ్, మహమ్మద్ సిరాజ్ తలా ఒక వికెట్ నేల కూల్చారు. 214 పరుగుల భారీ లక్ష్యాన్ని చేదించేందుకు రంగంలోకి దిగిన శ్రీలంకకు భారీ ఆరంభం లభించింది. ఓపెనర్లు నిస్సాంక, కుశాల్ మెండీస్ మైదానంలో విధ్వంసాన్ని సృష్టించారు.. ఎదురు దాడికి దిగుతూ.. పరుగులు సాధించారు. ఏకంగా తొలి వికెట్ కు 84 పరుగుల పార్ట్నర్ షిప్ నమోదు చేశారు. ఈ జోడిని విడగొట్టేందుకు సూర్య కుమార్ యాదవ్ బౌలర్లను మార్చి మార్చి ప్రయోగించినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. వీరిద్దరి జోరు చూస్తుంటే శ్రీలంక సులభంగా గెలిచేలాగా కనిపించింది.. ఈ దశలో కుశాల్ మెండీస్ ను అర్ష్ దీప్ సింగ్ పెవిలియన్ పంపించాడు. అతడు ఔట్ కావడంతో భారత జట్టు ఊపిరి పీల్చుకుంది. కుశాల్ మెండీస్ ఔట్ అయిన తర్వాత క్రీజ్ లోకి కుశాల్ ఫెరీరా వచ్చాడు. అతనితో కలిసి నిస్సాంక ధాటిగా ఆడాడు. ఈ దశలో 34 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న తర్వాత నిస్సాంక మరింత దూకుడుగా ఆడటం మొదలుపెట్టాడు. సెంచరీ వైపుగా సాగాడు. అయితే అత్యంత ప్రమాదకరంగా మారిన అతడిని అక్షర్ పటేల్ పెవిలియన్ పంపించాడు. ఇదే ఓవర్ లోనే కుశాల్ ను వెనక్కి పంపించి ఒక్కసారిగా మ్యాచ్ భారత వైపు టర్న్ అయ్యేలా చేశాడు.. వీరిద్దరూ అవుట్ అయిన తర్వాత క్రీజ్ లోకి అసలంక (0), షనక(0) సిరాజ్ అద్భుతమైన త్రోకు రన్ ఔట్ అయ్యాడు. ఇద్దరు కీలక ఆటగాళ్లు సున్నా చుట్టేయడంతో శ్రీలంక కోలుకోలేని కష్టాల్లో పడింది. కీలకమైన సమయంలో ఒత్తిడిని జయించడంలో లంక జట్టు విఫలమైంది. ఇదే దశలో రియాన్ పరాగ్ రెచ్చిపోయాడు. కీలకమైన మూడు వికెట్లను పడగొట్టడంతో లంక ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. చివర్లో వచ్చిన కామిందు మెండిస్ ను రియాన్ పరాగ్ క్లీన్ బౌల్డ్ చేయడంతో శ్రీలంక ఓటమి ఖరారైంది.



## ఫ్రాంచైజీలకు మైండ్ బ్లాంక్ అయ్యే ఛాన్స్..!

ఐపీఎల్‌లో ఒక్కో ఫ్రాంచైజీ ఆరుగురు ఆటగాళ్లను రిటెన్షన్ చేసుకునేందుకు బీసీసీఐ అనుమతించనున్నట్టు తెలుస్తోంది. ఇందులో నలుగురు స్వదేశీ ఆటగాళ్లు, ఇద్దరు విదేశీ ప్లేయర్స్ ఉండనున్నట్టు సమాచారం. ఐపీఎల్‌లో ఒక్కో ఫ్రాంచైజీ ఆరుగురు ఆటగాళ్లను రిటెన్షన్ చేసుకునేందుకు బీసీసీఐ అనుమతించనున్నట్టు తెలుస్తోంది. ఇందులో నలుగురు స్వదేశీ ఆటగాళ్లు, ఇద్దరు విదేశీ ప్లేయర్స్ ఉండనున్నట్టు సమాచారం. ఈ నెల 31న జరిగే బీసీసీఐ– ఐపీఎల్ సమావేశంలో దీనిపై స్పష్టత రానుంది. అయితే ఎనిమిది మంది ఆటగాళ్లను రిటెన్షన్ చేయాలని ఫ్రాంచైజీలు కోరుతుండగా.. అంతమందిని రిటెన్షన్ చేస్తే మెగా వేలం చప్పగా సాగుతుందని బీసీసీఐ భావిస్తోందట. అలాగే రైట్ టూ మ్యాచ్ కార్డుపై కూడా కీలక నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉందని టాక్. ఇక ఇప్పటిదాకా ఫ్రాంచైజీల ప్లేయర్స్ క్యాప్ రూ. 90 కోట్లు ఉండగా.. ఆ మొత్తాన్ని రూ. 120 కోట్లకు పెంచనున్నట్టు సమాచారం. ఇక రిటైన్ చేసుకునే ప్లేయర్స్ లిస్టులో మొదటి ఆటగాడికి రూ. 14 కోట్లు, రెండో ప్లేయర్‌కి రూ 10 కోట్లు, మూడో ఆటగాడికి రూ. 8 లేదా 6 కోట్లు.. ఇక రైట్ టూ మ్యాచ్‌లో తీసుకునే ఇద్దరికి రూ. 2 నుంచి 4 కోట్లు ఫ్రాంచైజీ వెచ్చించనుందని టాక్.

## ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరిన మహిళా బాక్సర్ ప్రీతి పవార్

భారత బాక్సర్ ప్రీతీ పవార్ వియత్నాంకు చెందిన వో థి కిమ్ అన్‌ను ఓడించి పారిస్ ఒలింపిక్స్ మహిళల 54 కేజీల విభాగంలో ప్రీక్వార్టర్ ఫైనల్‌లోకి ప్రవేశించింది. ఆసియా క్రీడల కాంస్య పతక విజేత ప్రీతి పవార్ తొలిసారిగా ఒలింపిక్ క్రీడల్లో పాల్గొంటోంది. శనివారం జరిగిన మ్యాచ్‌లో 5–0తో గెలిచి బాక్సింగ్‌లో భారత్ ప్రచారానికి శుభారంభం ఇచ్చింది. హర్యానాకు చెందిన ఈ 20 ఏళ్ల బాక్సర్ అనారోగ్యం కారణంగా ఒలింపిక్ క్రీడలకు కొన్ని రోజుల ముందు ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. ఆమె మొదటి రౌండ్‌లో బాగా రాణించలేకపోయింది. ఈ సమయంలో వియత్నామీస్ బాక్సర్ ఆమెపై ఆధిపత్యం చెలాయించింది. అయితే, భారత బాక్సర్ దూకుడు వైఖరిని అవలంబించి, తర్వాతి రెండు రౌండ్లలో తన ప్రత్యర్థికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా అద్భుతంగా పునరాగమనం చేసింది. ప్రీతి నిస్సందేహంగా వియత్నామీస్ బాక్సర్‌ను ఓడించడం ద్వారా తన ఒలింపిక్ ప్రచారాన్ని బలంగా ప్రారంభించింది. అయితే ఆమె రౌండ్ ఆఫ్ 16లో బలమైన ప్రదర్శనను కనబరచాల్సి ఉంటుంది. ప్రీక్వార్టర్‌ఫైనల్‌లో ఎలాగైనా గెలవాల్సిందే. క్వార్టర్స్‌లో గెలిస్తే సెమీఫైనల్‌కు చేరుకోవడంతో పతక ఆశలు ఖాయం. అటువంటి పరిస్థితిలో, ప్రీతి తన ఇలాంటి ఆటను కొనసాగించవలసి ఉంటుంది. భారత బాక్సింగ్ సమాఖ్య అధ్యక్షుడు అజయ్ సింగ్ మాట్లాడుతూ.. 'మేము విజయంతో ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉంది. క్రీడలకు ముందు అస్వస్థతకు గురైనప్పటికీ, ప్రీతి కోలుకోవడమే కాకుండా, అద్భుత ప్రదర్శన చేసి అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించింది.'



## రెండో రోజు భారత్ శుభారంభం

పారిస్ ఒలింపిక్స్ మొదటి రోజు భారత్ ఎలాంటి పతకాన్ని గెలవలేదు. రెండో రోజు భారత్ ఖాతా తెరుచుకోవచ్చని భావిస్తున్నారు. తొలిరోజు మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో మను భాకర్ ఫైనల్‌కు చేరుకుంది. మను పతక పోరులో మరో 7 మంది షూటర్లతో పోటీపడుతోంది. రియో, టోక్యో ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన బ్యాడ్మింటన్ పీవీ సింధు అద్భుత ప్రదర్శన కనబరుస్తుంది. పారిస్ ఒలింపిక్స్ లో తొలిరోజు టీమ్ ఈవెంట్‌లో నిరాశపరిచిన షూటర్ రమితా జిందాల్ రెండో రోజు అద్భుత ప్రదర్శన కనబరిచింది. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మహిళల సింగిల్స్ లో అద్భుత ప్రదర్శన కనబరిచి ఫైనల్స్ లో చోటు దక్కించుకుంది. ఈవెంట్‌లో ఫైనల్‌కు చేరి భారత్ పతక ఆశలను పెంచింది. గేమ్‌లో మొదటి రోజు.. మను భాకర్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో క్వాలిఫయర్స్‌లో మూడవ స్థానం సాధించి ఫైనల్స్‌లో చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే. ఆర్చరీలో భారత మహిళల జట్టు క్వార్టర్ ఫైనల్లో నెదర్లాండ్స్‌తో తలపడనుంది. నెదర్లాండ్స్ తన తొలి రౌండ్ మ్యాచ్‌లో ఫ్రాన్స్‌ను ఓడించింది. ర్యాంకింగ్ రౌండ్‌లో భారత జట్టు నాలుగో స్థానంలో నిలిచింది. ఇలాంటి పరిస్థితుల్లో నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌లో చోటు దక్కించుకుంది. భారత జట్టులో దీపికా కుమారి, అంకితా భకత్, భజన్ కౌర్ ఉన్నారు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).